# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 234, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -23 - డిసెంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## తండ్రి అప్పు తీర్చేందుకు ఏడేళ్ల కూతురు అమ్మకం.. గుజరాత్ లో దారుణం



- బాలికను కిడ్నాప్ చేసి 3 లక్షలకు అమ్మేసిన వడ్డీ వ్యాపారులు
- తల్లిదండ్రుల ఫిర్యాదుతో వేగంగా స్పందించిన పోలీసులు
- ముగ్గురు రుణదాతలను అరెస్టు చేసి బాలికను కాపాడినట్లు వెల్లడి

## అండర్ 19 ఆసియా మహిళల టీ20 చాంపియన్‌గా భారత్



కౌలాలంపూర్: మహిళల అండర్-19 ఆసియాకప్ టోర్నీలో యువ భారత్ అదరగొట్టింది. టోర్నీలో అపజయమెరుగని నిక్కీ ప్రసాద్ సారథ్యంలోని భారత జట్టు కౌలాలంపూర్‌లో జరిగిన ఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను మట్టికరిపించింది. దీంతో ఆసియా క్రికెట్ కౌన్సిల్ తొలిసారిగా నిర్వహిస్తున్న టోర్నీని టీమ్‌ఇండియా సొంతం చేసుకున్నది.

## తిరుమల పవిత్రత కాపాడుతూ, భక్తులకు మరిన్నీ సేవలు అందించేందుకు ప్రణాళిక : టీటీడీ ఈవో



తిరుమల : తిరుమలలో ఆధ్యాత్మిక, పర్యావరణ , వారసత్వ పరిరక్షణకు ప్రాధాన్యత, సామాన్య భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీ కసరత్తు చేస్తుందని టీటీడీ ఈవో జె శ్యామల రావు తెలిపారు. గత ఆరు నెలలుగా టీటీడీ చేపట్టిన కార్యక్రమాలతో మిగతా..2లో

## ఆ ఘటనకు అల్లు అర్జున్ కారణం కాదు: పురందేశ్వరి



- సంధ్య థియేటర్ తొక్కిసలాటపై నిన్న అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రసంగం
- అల్లు అర్జున్ దే తప్పంటూ తీవ్ర వ్యాఖ్యలు
- ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చిన అల్లు అర్జున్
- అల్లు అర్జున్ కు మద్దతుగా పురందేశ్వరి వ్యాఖ్యలు
- ఆ ఘటన అల్లు అర్జున్ ప్రేరేపించింది కాదని స్పష్టీకరణ

# వైసీపీ హార్డ్ కోర్ ఏరియాలే పవన్ టార్గెట్!

- రాజకీయ పార్టీలకు అది అంది వచ్చిన అవకాశం
- ప్రజలకు కూడా అభివృద్ధి కార్యక్రమాల రూపంలో మేలు చేసి చూపించవచ్చు
- 2024లో కూటమికి వచ్చిన ప్రభంజనంలో ఈ స్థానాలలో నాలుగు కూటమికి దక్కాయి
- పవన్ వ్యూహాత్మకంగానే ఎస్టీ నియోజకవర్గాల్లో రెండు రోజుల అధికారిక పర్యటనలు
- ఉత్తరంధ్రాలో మైదాన ప్రాంతాలలో కూడా చెప్పుకోదగిన బలం ఉంది
- రానున్న ఎన్నికల్లో ఉత్తరాంధ్రాలో ఇంకా గట్టిగా నిలబెట్టే ప్రయత్నం

వీటి మీద పవన్ కళ్యాణ్ ఫోకస్ పెట్టారని అరకు, పాడేరు, సాలూరు, పార్వతీపురం, కురుపాం, పాలకొండలలో జనసేన బలంగా మారడానికి పవన్ కళ్యాణ్ ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ ఎస్టీ జిల్లాలలో వైసీపీకి గట్టి పట్టు ఉంది.గతంలో కాంగ్రెస్ ఆ తరువాత వైసీపీ ఎక్కువగా ఈ స్థానాలను గెలుచుకున్నాయి.



అమరావతి : అధి కా రంలో ఉన్న పు డే అన్నీ చక్కది ద్దు కోవాలి. రాజ కీయ పార్టీలకు అది అంది వచ్చిన అవకాశంగా ఉంటుంది. అనేక మంది పార్టీలో మిగతా..2లో

## కువైట్ హాలా మోదీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన ప్రధాని మోదీ..!



- భారతదేశం- కువైట్ మధ్య సంబంధాలు స్నేహపూర్వకంగా ఉన్నాయి
- భారత్ %-% కువైట్‌లకు నాగరికత, సముద్రం, వాణిజ్య సంబంధాలు ఉన్నాయి
- భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 40 ఏళ్లు పట్టిందన్నారు మోదీ
- ఈ పర్యటనలో ప్రధానాంశంగా ఉంటుందని భారత అధికారులు

## పేర్ని నాని ఇంటికి నోటీసులు అంటించిన పోలీసులు



- మధ్యాహ్నం 2 గంటల్లోగా స్టేషన్‌కు రావాలని ఆదేశాలు
- నిజానిజాలు చెప్పాలని కోరిన పోలీసులు
- అందుబాటులో ఉన్న రికార్డులు అందజేయాలంటూ నోటీసులు
- జేఎస్ గోడౌన్‌లో రేషన్ బియ్యం మాయం ఘటనలో దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు

## ప్రధాని మోదీకి మరో అరుదైన గౌరవం.. 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో సత్కరించిన కువైట్



న్యూఢిల్లీ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కువైట్‌లో పర్యటిస్తున్నారు. కువైట్ ఎమిర్ ప్రధాన ప్యాలెస్ అయిన 'బయాన్ ప్యాలెస్'లో ఆదివారం(డిసెంబర్ 22) ప్రధాని మోదీకి గార్డు ఆఫ్ హానర్ అందజేశారు. కువైట్ అమీర్ షేక్ మెషాల్ అల్-అహ్మద్ అల్-జాబర్ అల్-సబాహ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ కువైట్ చేరుకున్నారు. గత 43 ఏళ్లలో కువైట్‌లో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. అదే సమయంలో, ఈ పర్యటన ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, కువైట్ ప్రభుత్వం ఇప్పుడు తన అతిపెద్ద గౌరవం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో ప్రధాని మోదీని సత్కరించింది. కువైట్ తన అత్యున్నత గౌరవం ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్‌ను భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రదానం చేసింది. ప్రధాని మోదీకి ఇది విదేశాలు ఇచ్చిన 20వ అంతర్జాతీయ గౌరవం.

# బీఆర్ఎస్ పాపాలు కడుగుతున్నాం: సీఎం రేవంత్

## రైతు బంధు పేరుతో అన్నదాతలను అన్ని విధాలా మోసం చేశారు

- రైతులకు ఎవరూ చేయని విధంగా తాము మేలు చేస్తున్నాం
- 2023లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యా
- రుణ మాఫీ విషయంలో బీఆర్ ఎస్ విష ప్రచారం చేస్తోంది
- రైతులను, రైతు సమాజాన్ని ఆదుకోవడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి
- వాస్తవాలు తెలుసుకుంటే మంచిదని ఆ పార్టీ నాయకులకు సూచించారు



హైదరాబాద్ : బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో లెక్కకు మించిన తప్పులు చేసిందని.. శిశుపాలుడి పాపాలు పండి.. 2023లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆ పాపాలను ఇప్పుడు తాము కడుగుతున్నట్లు తెలిపారు. రైతులకు ఎవరూ చేయని విధంగా తాము మేలు చేస్తున్నామన్నారు.

## సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్ క్షమాపణలు చెప్పాలి : మంత్రి వెంకట్‌రెడ్డి



సినీ నటుడు అల్లు అర్జున్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తన ఇమేజ్ డ్యామేజ్ చేశారంటూ సీఎం వ్యాఖ్యలపై ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు లీగల్ టీమ్ ఒప్పుకోలేదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తే ఇమేజ్ దెబ్బతిన్నదని అంటున్నారని విమర్శించారు. తెలంగాణలో ఇక సినిమాల బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు. మహిళా కుటుంబానికి అల్లు అర్జున్ పరిహారం కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. సినిమాకు రూ. 2వేలకోట్లు వసూలు చేశారని.. మిగతా..2లో

# జగన్... లేచి పడిన తరంగం !

## పిన్న వయస లోనే ఏపీకి ప్రతిపక్ష నేతగా...

- ఇక ఎవరెన్ని చెప్పినా జగన్ ది ఒక విభిన్న పంథాలో సాగే రాజకీయం
- కాంగ్రెస్ నుంచి ఆయన వేరుపడింది 2010 చివరిలో.
- ఆయన 2011 మార్చిలో వైసీపీ పేరుతో కొత్త పార్టీని స్థాపించారు
- తనలోని ఫైర్ ని జోరుని చూపిస్తూ 2019 ఎన్నికల దాకా సాగారు
- జగన్ లో మునుపటి ఫైర్ చూడాలని క్యాడర్ కోరుకుంటోంది



అమరావతి : వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ 53వ పడిలోకి అడుగు పెట్టారు. రాజకీయంగా చూస్తే ఆయన ఇంకా యువకుడే. మామూలు సగటు జనం పరిభాషలో ఆ ఏజ్ ని చూస్తే నడి వయసులోకి వచ్చిన వారి కింద లెక్క. జగన్ వరకూ చూస్తే ఒక మెచ్యూరిటీ ఉన్న పొలిటీషియన్ గానే చూస్తారు. /మిగతా..2లో

## భారత్‌ను చూసి నేర్చుకోవాలి.. ఇండియాపై మాజీ జర్మన్ రాయబారి ప్రశంసలు



న్యూఢిల్లీ : భారతదేశం నుండి ఏం నేర్చుకోవాలి అనే పుస్తకాన్ని భారతదేశంలో జర్మన్ రాయబారిగా ఉన్న దౌత్యవేత్త వాల్టర్ జె లిండ్నర్ రాశాడు. గ్లోబల్‌గా భారత్ పోషిస్తున్న పాత్ర గూర్చి ఆయన పుస్తకంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా పోరాడాలన్నా, లేదా మెగా నగరాలను నడిపించాలన్నా, లేదా నీటి సంక్షోభానికి పరిష్కారం కనుగొనాలన్నా భారతదేశంలో పరిష్కారాన్ని కనుగొంటేనే ఎక్కడైనా చేయగలవు. భారతదేశం ఆధ్యాత్మికత, చరిత్ర, సంస్కృతి, మతాలు, సంగీతం-ఇవన్నీ ప్రపంచవ్యాప్తంగా ఒక ముద్ర వేసాయి. ప్రపంచంలోనే అత్యధిక జనాభాను భారత్ కలిగి ఉంది. ప్రపంచంలోని గత రెండు-మూడేళ్ల రాజకీయ గందరగోళం, యుద్ధాలుమ జరుగుతుంటే మిగతా..2లో

# తండ్రి అప్పు తీర్చేందుకు ఏడేళ్ల కూతురు అమ్మకం.. గుజరాత్ లో దారుణం

అమరావతి : గుజరాత్ లో దారుణం చోటుచేసుకుంది.. తండ్రి అప్పు తీర్చడంలేదని ఏడేళ్ల కూతురిని కిడ్నాప్ చేసిన వడ్డీ వ్యాపారులు, ఆ బాలికను రాజస్థాన్ కు చెందిన వ్యక్తికి అమ్మేశారు. ఈ దారుణంపై బాధిత తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించగా.. వేగంగా స్పందించిన పోలీసులు వడ్డీ వ్యాపారులను, రాజస్థానీ వ్యక్తిని అరెస్టు చేసి బాలికను కాపాడారు. బాధిత కుటుంబం, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సబరకాంత జిల్లాకు చెందిన ఓ రోజు కూలీ స్థానిక వడ్డీ వ్యాపారి అర్జున్ నాథ్ వద్ద అధిక వడ్డీకి రూ.60 వేలు అప్పు తీసుకున్నాడు. క్రమం తప్పకుండా వడ్డీ చెల్లిస్తున్నప్పటికీ అర్జున్ నాథ్ వేధింపులకు గురిచేశాడని, అసలు రూ.3 లక్షలకు పెరిగిందని చెప్పి మొత్తం తిరిగివ్వాలని డిమాండ్ చేశాడని చెప్పారు. మరో ఇద్దరు వడ్డీ వ్యాపారులు షరీఫా నాథ్, లఖ్ పతి నాథ్ లతో కలిసి ఇటీవల తనపై దాడి చేశాడని చెప్పారు. తనను తీవ్రంగా కొట్టి ఖాళీ పత్రాలపై సంతకాలు చేయించుకున్నారని ఆరోపించారు. ఆపై ఏడేళ్ల తన కూతురును కిడ్నాప్ చేసి రూ.3 లక్షలకు అమ్మేసినట్లు చెప్పారు. రాజస్థాన్ లోని అజ్మీర్ సమీపంలో ఉన్న ఓ గ్రామస్థుడికి తన కూతురును అమ్మేసినట్లు తెలిసిందన్నారు. దీనిపై బాధిత కుటుంబం ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించి వడ్డీ వ్యాపారులు ముగ్గురినీ అరెస్టు చేశామని పోలీసులు వివరించారు. వారి ద్వారా రాబట్టిన వివరాల ఆధారంగా రాజస్థాన్ వెళ్లి బాలికను కాపాడి తీసుకొచ్చామని తెలిపారు. నిందితులు ముగ్గురినీ కోర్టులో హాజరుపరిచినట్లు చెప్పారు. ఎఫ్ఐఆర్ నమోదైన గంటల వ్యవధిలోనే నిందితులను అరెస్టు చేసి బాలికను కాపాడినట్లు పేర్కొన్నారు.

# అండర్ 19 ఆసియా మహిళల టీ20 ఛాంపియన్‌గా భారత్

మొదటి పేజి తరువాయి

తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 117 పరుగులకు పరిమితమయింది. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేకపోయిన బంగ్లా జట్టు 76 రన్స్‌కే ఆలౌట్ అయింది. దీంతో 41 రన్స్‌తో విజయం సాధించిన యువ భారత్ టోర్నీని విజేతగా నిలిచింది.టాస్ గెలిచిన బంగ్లాదేశ్.. భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. అయితే బ్యాటర్లు విఫలమవడంతో 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 117 రన్స్‌కే పరిమితమైంది. అయితే కష్టాల్లో ఉన్న జట్టును తెలంగాణ యువ కెరటం గొంగడి త్రిష మరోసారి ఆదుకుంది. 5 ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో 41 బాల్స్‌లోనే 52 రన్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. మరో బ్యాటర్ మైథిలి వినోద్ 12 బాల్స్‌లోనే 17 పరుగులు రాబట్టింది. ఇక చేజింగ్‌కు దిగిన బంగ్లా బ్యాటర్లు భారత బౌలర్లను ఎదుర్కొలేకపోయారు. దీంతో 18.3 ఓవర్లలో 76 రన్స్‌కే ఆలౌట్ అయ్యారు. ఆయుశి శుక్లా 3 వికెట్లు తీయగా, పరుణికా సిసోడియా 2 వికెట్లు పడగొట్టింది.

# తిరుమల పవిత్రత కాపాడుతూ, భక్తులకు మరిన్నీ సేవలు అందించేందుకు ప్రణాళిక : టీటీడీ ఈవో

మొదటి పేజి తరువాయి

పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ 2047 ను దృష్టిలో పెట్టుకుని ఆధునిక కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని ప్రకటించారు. ఆదివారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో మీడియాతో సమావేశంలో మాట్లాడారు. తుడా మాస్టర్ ప్లాన్‌లో భాగంగా 2017 సంవత్సరం గణాంకాల ఆధారంగా ప్రస్తుత అవసరాలకు వసతులు సరిపోవడం లేదని అన్నారు. ప్రస్తుత , భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని జోనల్ అభివృద్ధి ప్రణాళికను సవరించడం ద్వారా విజన్ 2047ను లక్ష్యంగా 18 ప్రాజెక్టులకు సంబంధించిన ప్రణాళికను అందించడానికి ప్రఖ్యాత ఏజెన్సీలను ఆహ్వానించామని తెలిపారు. గడిచిన ఆరు నెలల్లో లడ్డూ ప్రసాదం రుచిని పెంచడం, నెయ్యి పరీక్షలు చేయడం, బయటి ల్యాబ్‌లలో ముడిసరుకు నాణ్యతను మెరుగుపరచడం, కంపార్ట్‌మెంట్లలో భక్తులకు నాన్‌స్టాప్ అన్నప్రసాదాలను అందజేస్తున్నామని వెల్లడించారు . తిరుమలలోని హెూటళ్లలో రుచికరమైన వంటకాలు, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం వంటివి చేపట్టామని వివరించారు. తిరుమలలోని దాతల విశ్రాంతి గృహాలకు దేవుళ్ల పేర్లను మాత్రమే ఉంచాలని నిర్ణయించుకున్నాం చెప్పారు. టీటీడీ సేవల్లో పారదర్శకత , సామర్థ్యం పెంపొందించి, అనేక మంది యాత్రికుల కోసం వసతి, దర్శనం , ఇతర సేవలను వేగవంతం చేయడానికి మాన్యువల్ కార్యకలాపాలకు బదులుగా ఆటోమేషన్ కోసం ఆలోచిస్తున్నామని వివరించారు. యాత్రికుల సేవ కోసం ఏఐ చాట్‌బాట్‌ను కూడా పరిచయం చేయాలని ఆలోచిస్తున్నామని వెల్లడించారు.

# ఆ ఘటనకు అల్లు అర్జున్ కారణం కాదు: పురందేశ్వరి

అమరావతి : సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ కారణం కాదని ఏపీ బీజేపీ చీఫ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అభిప్రాయపడ్డారు. ఆ సినిమాలో హీరో కాబట్టి అల్లు అర్జున్ పుష్ప-2 ప్రదర్శిస్తున్న థియేటర్ వద్దకు వచ్చాడని అన్నారు. ఆ తొక్కిసలాట ఘటన ఆయన ప్రేరేపించింది కాదని పేర్కొన్నారు. ఈ కేసులో అల్లు అర్జున్ ఏ11 గా ఉన్నారని, అలాంటప్పుడు మిగతా వాళ్లను కాకుండా అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడం కరెక్ట్ కాదని స్పష్టం చేశారు. తొక్కిసలాట ఘటనపై నిన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వాడీవేడి ప్రసంగం చేయడం తెలిసిందే. ప్రధానంగా అల్లు అర్జున్ పై ఆయన నిప్పులు చెరిగారు. ఈ ఘటనలో అల్లు అర్జున్ తప్పు ఉందంటూ ఆరోపణలు చేశారు. రేవంత్ వ్యాఖ్యలకు స్పందనగా అల్లు అర్జున్ రాత్రి ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చారు. తనపై లేనిపోని అభాండాలు వేస్తున్నారని, చేయని తప్పులు తనకు ఆపాదిస్తున్నారని అల్లు అర్జున్ వాపోయారు. ఆయన తండ్రి అల్లు అరవింద్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని కొత్త మామిడిపాలెం రోడ్డులో ఈ రోజు కాకతీయ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బాలికల వసతి గృహం భూమి పూజ కార్యక్రమంలో పురందేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను మీడియా ప్రతినిధులు అల్లు అర్జున్ ఇష్యూపై స్పందన కోరగా, ఆమె తాజా వ్యాఖ్యలు చేశారు.

# పేర్ని నాని ఇంటికి నోటీసులు అంటించిన పోలీసులు

అమరావతి : మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత పేర్ని నాని, ఆయన కొడుకు పేర్ని కిట్టు నిందితులుగా ఉన్న జేఎస్ గోడౌన్ లో రేషన్ బియ్యం మాయం కేసులో దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. ఇవాళ (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల లోగా స్టేషన్‌కు రావాలంటూ కోరారు. ఈ మేరకు ఆదివారం ఉదయం నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందించేందుకు ఇంటికి వెళ్లగా... ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పోలీసులు తలుపులకు అంటించారు. నిజానిజాలను చెప్పాలని నోటీసుల్లో పోలీసులు కోరారు. అందుబాటులో ఉన్న రికార్డులను అందివ్వాలని పేర్కొన్నారు. కాగా ఈ కేసులో పేర్ని నాని భార్య జయసుధ, ఆమె వ్యక్తిగత కార్యదర్శి మానస తేజ కూడా నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో మానస తేజను ఏ2 ముద్దాయిగా చేర్చారు. పరారీలో ఉన్న మానస తేజ కోసం గాలిస్తున్నారు. కాగా, జేఎస్ గోడౌన్‌లో రేషన్ బియ్యం మాయం ఘటనలో ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెడతామని పోలీసులు స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్ క్షమాపణలు చెప్పాలి : మంత్రి వెంకట్‌రెడ్డి

మొదటి పేజి తరువాయి



రూ.10కోట్లు ఇస్తే పోయేదేముందని ప్రశ్నించారు. ఐకాన్‌స్టార్‌ని అరెస్ట్ చేస్తారా? అని అంటున్నారని.. మనిషి చనిపోయాక ఐకాన్ స్టార్ అయితే ఏంటీ? సూపర్‌స్టార్ అయితే ఏంటీ? చట్టానికి ఎవరూ చుట్టాలు కాదన్నారు. హీరో అయినా.. ఎమ్మెల్యే అయినా చట్టానికి అందరూ సమానమేనన్నారు. బాధిత కుటుంబానికి రూ.20కోట్లు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీరు రూ.వేల కోట్లు ఖర్చు పెట్టి సినిమా తీస్తే మాకేం సంబంధం అని ప్రశ్నించారు. దేశభక్తులు, తెలంగాణపై సినిమాలు తీస్తేనే బెనిఫిట్స్ కల్పిస్తామన్నారు. సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా.. ఎవరు చెప్పినా వినేది లేదన్నారు. అల్లు అర్జున్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా స్పందించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అల్లు అర్జున్ మీడియా సమావేశం నిర్వహించారు. తన ఇమేజ్‌ని డ్యామ్ చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ ఘటనలో తాను ఎవరినీ నిందించదలచుకోలేదన్నారు. అయితే ఎక్కడా సీఎం రేవంత్‌రెడ్డి పేరు ప్రస్తావించకపోయినా.. కాంగ్రెస్ నేతలు మాత్రం అల్లు అర్జున్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం చేస్తున్నారు. థియేటర్‌లో ఓ తల్లి చనిపోయినా మానవత్వం లేకుండా రూఫ్‌టాప్ ఓపెన్ చేసి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయిన ఆ హీరో ఏం మనిషి..? ఆ వ్యక్తి హీరోనే కాదంటూ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, పోలీసుల అనుమతి లేకుండానే థియేటర్‌కు వెళ్లానని.. రోడ్‌షో చేశానంటూ చేసిన ఆరోపణలను అల్లు అర్జున్ ఖండించారు. పోలీసుల అనుమతి తీసుకున్నామని థియేటర్ యాజమాన్యం చెబితేనే అక్కడికి వెళ్లానన్నారు. తొక్కిసలాట ఘటనలో తన వ్యక్తిత్వాన్ని దుష్ప్రచారం చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# వైసీపీ హార్డ్ కోర్ ఏరియాలే పవన్ టార్గెట్!



మొదటి పేజి తరువాయి

చేరుతారు. ప్రజలకు కూడా అభివృద్ధి కార్యక్రమాల రూపంలో మేలు చేసి చూపించవచ్చును. ఆ విధంగా పార్టీ చేరని ప్రాంతాలకు విస్తరించవచ్చు. ఇపుడు జనసేన అదే కార్యక్రమంలో ఉంది. ఉత్తరాంధ్రా జిల్లలలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఎస్టీ రిజర్వుడుగా ఉన్నాయి. వీటి మీద పవన్ కళ్యాణ్ ఫోకస్ పెట్టారని అంటున్నారు. అరకు, పాడేరు, సాలూరు, పార్వతీపురం, కురుపాం, పాలకొండలలో జనసేన బలంగా మారడానికి పవన్ కళ్యాణ్ ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ ఎస్టీ జిల్లాలలో వైసీపీకి గట్టి పట్టు ఉంది. గతంలో కాంగ్రెస్ ఆ తరువాత వైసీపీ ఎక్కువగా ఈ స్థానాలను గెలుచుకున్నాయి. 2024లో కూటమికి వచ్చిన ప్రభంజనంలో ఈ స్థానాలలో నాలుగు కూటమికి దక్కాయి. అరకు, పాడేరు మాత్రం ఎప్పటి మాదిరిగానే వైసీపీ పరం అయింది. దాంతో పవన్ వ్యూహాత్మకంగానే ఎస్టీ నియోజకవర్గాల్లో రెండు రోజుల అధికారిక పర్యటనలు పెట్టుకున్నారు అని అంటున్నారు. ఈ సీట్లలో కనుక బలం పెంచుకుంటే జనసేనకు పటిష్టం అయ్యే చాన్స్ ఉంటుందని అంటున్నారు. అంతే కాదు రానున్న కాలంలో మరిన్ని సీట్లు అధికంగా పొందేందుకు వీలు ఉంటుందని భావిస్తున్నారు. అందుకే కోరి మరీ వైసీపీకి పట్టు ఉన్న చోటనే జనసేన బలాన్ని పెంచుకోవాలని అనుకుంటోంది అంటున్నారు. జనసేనకు గోదావరి జిల్లాలలో బలం ఉంది. ఉత్తరంధ్రాలో మైదాన ప్రాంతాలలో కూడా చెప్పుకోదగిన బలం ఉంది. అయితే ఏజెన్సీ ప్రాంతంలో కనుక పట్టు సాధిస్తే మొత్తం 34 సీట్లు ఉన్న ఈ రీజియన్ లో పొత్తులో ఎక్కువ సీట్లు తీసుకునేందుకు వీలు ఉంటుందని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే పవన్ అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా ఇక్కడ ప్రారంభించడం ద్వారా గిరిజనానికి చేరువ అయ్యేందుకు ప్రయత్నం చేశారు. అంతే కాదు తాను ప్రతీ రెండు నెలలకు ఒకసారి వచ్చి గిరిజన ప్రాంతాలలో అభివృద్ధిని స్వయంగా పరిశీలిస్తాను అని హామీ ఇచ్చారు. జనసేన 2019లో ఒంటరిగా పోటీ చేసినపుడు కూడా గిరిజన ప్రాంతాలలో బాగానే పెర్ఫార్మ్ చేసింది. ఈసారి పొత్తులలో భాగంగా పాలకొండ ఎస్టీ రిజర్వ్‌డ్ సీటుని కైవశం చేసుకుంది. ఇపుడు మరింతగా గిరి సీమలలో జనసేన చొచ్చుకుని పోవాలని పవన్ యక్షన్ ప్లాన్ రూపొందించారు. అందుకే ఆయన వైసీపీకి స్ట్రాంగ్ హెూల్డ్ ఉన్న ఏరియాల మీదనే ఫోకస్ పెట్టారు దాని వల్ల కూటమిలో మిత్రుల మధ్య ఎలాంటి పొరపొచ్చాలు ఏర్పడవని అదే టైం లో జనసేన కూడా బలంగా మారేందుకు ఆస్కారం ఉంటుందని పవన్ భావిస్తున్నారు. ఇక ఉత్తరాంధ్రలోని కీలక నియోజకవర్గాల మీద కూడా జనసేన చూపు సారించింది అని అంటున్నారు. రానున్న రోజులలో వాటిలో కూడా తరచూ పవన్ పర్యటనలు ఉండేలా చూసుకుంటారు అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే జనసేనను రానున్న ఎన్నికల్లో ఉత్తరాంధ్రాలో ఇంకా గట్టిగా నిలబెట్టే ప్రయత్నం అయితే పవన్ మొదలెట్టేశారు అని అంటున్నారు. వైసీపీకే ఓటు వేయడం అన్నది అలవాటు చేసుకున్న గిరిజన ప్రాంతాలు 2024లో విలక్షణమైన తీర్పు ఇచ్చాయి. ఇపుడు కనుక వైసీపీ తగిన రిపేర్లు చేసుకోకపోతే భవిష్యత్తులో జనసేన జెండా ఏగరడం ఖాయమని అంచనా వేస్తున్నారు.

# జగన్... లేచి పడిన తరంగం !



మొదటి పేజి తరువాయి

ఇక రాజకీయ అనుభవం జగన్ ది చూస్తే పదిహేనేళ్ళ పై దాటి ఉంది. ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి 2009 మేలో జరిగిన ఎన్నికలతో కడప నుంచి ఎంపీగా పోటీ చేశారు. ఆయన వెనక అపుడు రాజకీయ దిగ్గజం వైఎస్సార్ ఉన్నారు. ఆ రోజులలో వైఎస్సార్ అన్న మూడు అక్షరాలు ఉమ్మడి ఏపీలో ప్రభంజనం మాదిరిగా ఉండేవి. అలా తండ్రి చాటు బిడ్డగా వచ్చిన జగన్ కొండంత అండను కేవలం మూడు నెలల ఎంపీ వయసులోనే కోల్పోయారు. ఆ తరువాత నుంచి ఆయన సొంత పోరాటమే అయింది. కాంగ్రెస్ నుంచి ఆయన వేరుపడింది 2010 చివరిలో. ఆ తరువాత ఆయన 2011 మార్చిలో వైసీపీ పేరుతో కొత్త పార్టీని స్థాపించారు. అదే ఏడాది మేలో జరిగిన కడప ఉప ఎన్నిక, పులివెందుల ఉప ఎన్నికల్లో భారీ ఆధిక్యంతో గెలిచారు. ఇక జగన్ ని 2012 మేలో అరెస్ట్ చేశారు. 2013 సెప్టెంబర్ దాకా అంటే ఏకంగా పదహారు నెలల పాటు ఆయన జైలులో ఉన్నారు. 2012 ఉప ఎన్నికలు జగన్ జైలులో ఉన్నపుడే వచ్చాయి. అలా జగన్ వాటిలో తొంబై శాతం పైగా గెలుచుకుని వైసీపీ సత్తా చాటారు. 2014లో తృటిలో అధికారం కోల్పోయారు. పిన్న వయస లోనే ఏపీకి ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఇంకో వైపు చూస్తే జగన్ ఆనాడు దేశంలోనే అత్యంత బలమైన నాయకురాలుగా ఉన్న సోనియాగాంధీని ఎదిరించారు. అలాగే రాజకీయ దురంధరుడు చంద్రబాబుని కూడా ఏకకాలంలో ఎదుర్కొన్నారు. ఇలా తనలోని ఫైర్ ని జోరుని చూపిస్తూ 2019 ఎన్నికల దాకా సాగారు. ఈ క్రమంలో ఆయన చేపట్టిన పాదయాత్ర ఒక సంచలనం అయింది. ఇక చూడాల్సింది ఏంటి అంటే 2019లో వైసీపీకి 151 సీట్లు దక్కడం. అలా తిరుగులేని నేతగా అయిదేళ్ళ పాటు సీఎం గా వ్యవహరించారు. అయితే జగన్ మొత్తం పదిహేనేళ్ళ రాజకీయ జీవితాన్ని చూస్తే ప్రతిపక్షంలో ఉన్నపుడు అధికారంలో ఉన్నపుడు అని విభజించాలని అంటారు. విపక్షంలో ఉన్నపుడు ఆయనలో ఫైర్ వేరే లెవెల్ లో ఉండేది. క్యాడర్ తో జనంతో మమేకం అవుతూ వచ్చారు అదే అధికారంలో ఉన్నపుడు మాత్రం తాడేపల్లి ప్యాలెస్ కే పరిమితం అయ్యారని లీడర్స్ ని క్యాడర్ ని దూరం పెట్టారని కూడా ప్రచారంలో ఉంది. దాని వల్లనే ఆయన తిరిగి విపక్షం లోకి వచ్చారు అన్నది కూడా రాజకీయ విశ్లేషణ. గత ఆరున్నర నెలలుగా జగన్ మళ్లీ విపక్షంలో ఉంటున్నారు. జగన్ కి విపక్షం కొత్త కాదు కానీ అధికారమే కొత్త. అందుకే ఆయన ఆ సమయంలో ప్రభుత్వాన్ని పార్టీని బ్యాలెన్స్ చేసుకోవడంలో తడబడ్డారా అన్న చర్చ ఉంది. ఇక ఎవరెన్ని చెప్పినా జగన్ ది ఒక విభిన్న పంథాలో సాగే రాజకీయం. ఆయన రొటీన్ పాలిటిక్స్ కి దూరం. ఆయన అనుకున్నదే చేస్తారు అని అంటారు. భారీ ఓటమి దక్కినా ఈ రోజుకీ జనాలు దేవుడు మళ్లీ తనను గెలిపిస్తారు అని ఆయన నమ్ముతున్నారు. ఈ క్రమంలో మధ్యలో ఉన్నది క్యాడర్ లీడర్ ని కూడా దారికి తెచ్చుకునే ప్రయత్నం అయితే మెల్లగా సాగుతోంది. అయితే జగన్ లో మునుపటి ఫైర్ చూడాలని క్యాడర్ కోరుకుంటోంది. అలాగే ఆయన జనంతో మమేకం కావాలని అంటున్నారు. పడి లేచి పడిన తరంగంగా ప్రస్తుతం జగన్ రాజకీయ దశ సాగుతోంది. తిరిగి ఉవ్వెత్తిన కెరటంగా ఎగిసిపడాలని పార్టీ జనాలు కోరుతున్నారు. జగన్ పుట్టిన రోజు వేళ వైసీపీ నేతలు కాబోయే సీఎం ఆయనే అంటున్నారు. అయితే రాజకీయాల్లోనే కాదు ఏ రంగంలో అయినా ఏ విషయంలో అయినా దక్కిన వస్తువు కానీ పదవి కానీ డబ్బు కానీ మరేది అయినా చేజారింది అంటే తిరిగి దక్కించుకోవడం అసాధ్యం కాదు కానీ చాలా కష్టించాల్సి ఉంటుంది. మరి వైసీపీ అధినేత ఏ వ్యూహాలతో హాల్తో ముందుకు సాగుతారు అన్నది చూడాలి. షెడ్యూల్ ప్రకారం 2029లో ఎన్నికలు వస్తే కనుక ఆనాటికి జగన్ వయసు అచ్చంగా 57 ఏళ్ళకు దగ్గర పడుతుంది. వైఎస్సార్ 55 ఏళ్ల ఏజ్ లో తొలిసారి సీఎం అయ్యారు. మరి తండ్రి మాదిరిగా రాజకీయ స్థితప్రజ్ఞతను చూపిస్తూ ప్రత్యర్థుల వ్యూహాలకు ధీటైన ప్రతి వ్యూహాలు రూపొందిస్తే కనుక పడిన కెరటం మళ్ళీ ఉవ్వెస్తున ఎగిసి నింగిని చుంబిస్తున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# భారత్‌ను చూసి నేర్చుకోవాలి.. ఇండియాపై మాజీ జర్మన్ రాయబారి ప్రశంసలు

మొదటి పేజి తరువాయి

భారత్ దేశం మాత్రం ప్రశాంతంగా ఉంది. విదేశాంగ విధానంలో భారత్ పెద్దగా ఏమీ చేయకుండానే చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంది. భారతదేశం నాన్-బ్లాక్ కంట్రీగా, నాన్ మిలిటరీ బ్లాక్ కంట్రీగా మిగిలిపోయింది. గాంధీ కాలం నుండి ఇందిరా గాంధీ, నరేంద్ర మోడీల కాలం వరకు ఇది బాగా పని చేసింది. పాశ్చాత్య దేశాలు భారతదేశాన్ని తిరిగి నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. 40-45 సంవత్సరాల క్రితం నేను మొదటిసారి ఇండియాకు వచ్చినప్పుడు చిన్నగా ఉంది. 50 ఏళ్లలో ప్రపంచం మారిపోయింది, భారతదేశం కూడా మారిపోయింది. అప్పటికి ఇప్పటికి భారత్‌లో చాలా విప్లవనాత్మకమైన మార్పు వచ్చిందని ఆయన చెప్పుకొచ్చారు. ఇది ఇలా ఉంటే ప్రధాని మోదీ కువైట్ దేశంలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా కువైట్‌లో భారతీయులను చూడటం చాలా హ్యాపీగా ఉందని మోదీ అన్నారు. కువైట్‌ను చూస్తూ ఉంటే తనకు ఇదో మినీ ఇండియాలా అనిపిస్తుందన్నారు. కువైట్‌లో నిర్వహించిన హలా మోదీ కార్యక్రమాంలో ఆయన మాట్లాడారు. మీకు ఇండియా నుంచి ఇక్కడి రావడానికి 4 గంటల టైమ్ పడితే.. నాకు ఇక్కడికి రావడానికి 4 దశాబ్దాల టైమ్ పట్టిందని పేర్కొన్నారు. కువైట్‌కు భారతీయతను మనమే పరిచయం చేశామన్నారు. ప్రతి సంవత్సరం వందలాది మంది భారతీయులు కువైట్‌కు వస్తున్నారన్నారు.

# కువైట్ హలా మోదీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన ప్రధాని మోదీ..!

న్యూఢిల్లీ : కువైట్‌లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఘనస్వాగతం లభించింది. నాలుగు గంటల్లో భారత్ నుంచి కువైట్‌కు చేరుకోవచ్చని, కాని భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 40 ఏళ్లు పట్టిందన్నారు మోదీ. కువైట్ అభివృద్ధిలో భారతీయులు కీలకపాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. కువైట్‌లో ప్రధాని మోదీ పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. 43 ఏళ్ల తరువాత తొలిసారి భారత ప్రధాని కువైట్‌లో పర్యటిస్తున్నారు. ప్రవాస భారతీయులు ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికారు. కువైట్ రాజకుటుంబంతో చర్చలు జరిపారు. గతంలో ఇందిరా గాంధీ కువైట్‌లో పర్యటించారు. భారతదేశం-కువైట్ మధ్య సంబంధాలు స్నేహపూర్వకంగా ఉన్నాయి. రక్షణ, భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడం ఈ పర్యటనలో ప్రధానాంశంగా ఉంటుందని భారత అధికారులు తెలిపారు. ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం, రక్షణ సహకార ఒప్పందం కోసం కువైట్‌తో చర్చలు జరుగుతున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. కువైట్ పర్యటనలో భాగంగా నిర్వహించిన హలా మోదీ కార్యక్రమానికి భారీ సంఖ్యలో జనం హాజరయ్యారు. భారత్ నుంచి కువైట్ చేరుకోవడానికి నాలుగు గంటల సమయం పడుతుందని , కాని భారత ప్రధాని ఇక్కడికి రావడానికి నాలుగు దశాబ్ధాలు పట్టిందన్నారు మోదీ. ఎన్నో ఏళ్ల నుంచి కువైట్‌కు భారతీయులు ఉపాధి కోసం వస్తున్నారని అన్నారు. కువైట్ ఆర్థికాభివృద్ధిలో భారతీయుల పాత్ర కీలకమన్నారు. ఎన్నో దశాబ్ధాల నుంచి ఇక్కడికి భారతీయులు ఉపాధి కోసం వస్తున్నారు. ప్రతి ఏటా ఇక్కడికి వచ్చే వాళ్ల సంఖ్య పెరుగుతోంది. కువైట్‌కు భారతీయతను జోడించారని ప్రధాని మోదీ ప్రశంసించారు. కువైట్‌లో భారత కార్మికులతో ముచ్చటించారు మోదీ. ప్రవాస భారతీయులకు ప్రభుత్వం అన్నివిధాలులుగా అండగా ఉంటుందన్నారు. తన ముందు చిన్న భారతదేశాన్ని చూసినట్లు అనిపించిందని అన్నారు. భారతదేశం, కువైట్ మధ్య సంబంధాలను ప్రశంసించిన ప్రధాన మంత్రి, రెండు దేశాలు దౌత్యం ద్వారానే కాకుండా హృదయాలు కూడా కలిసిపోయాయన్నారు. భారత్ %-% కువైట్‌లకు నాగరికత, సముద్రం, వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. రెండు దేశాల మధ్య అరేబియా సముద్రానికి రెండు వైపులా ఉన్నాయి, దౌత్యం ద్వారా మాత్రమే కాకుండా హృదయాలతో కలిసిపోయామన్నారు. 'కొత్త కువైట్'కి అవసరమైన మానవశక్తి, నైపుణ్యాలు, సాంకేతికత భారత్‌లో ఉన్నాయని ప్రధాని మోదీ చెప్పారు.

# బీఆర్ఎస్ పాపాలు కడుగుతున్నాం: సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి

తాజాగా శనివారం తెలంగాణ అసెంబ్లీలో రైతు భరోసాపై చర్చ సాగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. రైతు బంధు పేరుతో అన్నదాతలను అన్ని విధాలా మోసం చేశారని.. సీఎం విమర్శించారు. తాము వచ్చిన తర్వాత.. రైతు భరోసాను అందరికీ ఇస్తున్నామని.. ఒకరిద్దరు ఎవరైనా అందనివారుంటే.. ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. ఎవరూ మినహాయింపు కాదన్నారు. ప్రతి రైతుకు మేలు చేయాలన్న లక్ష్యంతో తాము ముందుకు సాగుతున్నట్టు వివరించారు. ఇంకా కొంత మంది అందని విషయం తన దృష్టికి కూడా వచ్చిందన్న ఆయన ఎవరినీ వదిలేది లేదన్నారు. బీఆర్ ఎస్ హయాంలో రైతు బంధు పంపిణీ అస్తవ్యస్తంగా సాగిందని.. అర్హులు చాలా వరకు నష్టపోయారని తెలిపారు. ఇప్పుడు వారిని కూడా గుర్తించి భరోసా నిధులు ఇస్తున్నామని తెలిపారు. రుణ మాఫీ విషయంలో బీఆర్ ఎస్ విష ప్రచారం చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సమయంలో ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. తాము అందరికీ ఇస్తున్నా.. ఇవ్వలేదని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ.. ప్రజల్లో అపోహలు సృష్టిం చేప్రయత్నం చేస్తున్నారని.. వీరిని ఎందుకు ఉపేక్షించాలని ఆయన ప్రశ్నించారు. రైతులను, రైతు సమాజాన్ని ఆదుకోవడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు భరోసాను ప్రతి గ్రామంలోనూ ఇస్తున్నామని.. లేనిపోని విమర్శలతో బీఆర్ ఎస్ నాయకులు.. రైతుల్లో ఆందోళన రేకెత్తిస్తున్నారని.. వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకుంటే మంచిదని ఆ పార్టీ నాయకులకు సూచించారు.

# ప్రధాని మోదీకి మరో అరుదైన గౌరవం.. 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో సత్కరించిన కువైట్

మొదటి పేజి తరువాయి



ముబారక్ అల్ కబీర్ యొక్క గౌరవం కువైట్ నైట్‌హుడ్‌గా పరిగణిస్తారు. ఈ గౌరవాన్ని దేశాధినేతలు, విదేశీ సార్వభౌమాధికారులు, విదేశీ రాజకుటుంబ సభ్యులకు స్నేహానికి చిహ్నంగా ప్రదానం చేస్తారు. ప్రధాని మోదీ కంటే ముందు బిల్ క్లింటన్, ప్రిన్స్ చార్లెస్, జార్జ్ బుష్ వంటి విదేశీ నేతలకు ఈ గౌరవం దక్కింది. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ క్రౌన్ ప్రిన్స్ సబా అల్-ఖలీద్ అల్-సబాతో సమావేశమయ్యారు. కువైట్ ఎమిర్ షేక్ మెషాల్ అల్-అహ్మద్ అల్-జాబర్ అల్-సబాతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. "కువైట్ ఎమిర్ షేక్ మెషాల్ అల్-అహ్మద్ అల్-జాబర్ అల్ సబాతో అద్భుతమైన సమావేశం జరిగింది. రెండు దేశాల మధ్య ఫార్మాస్యూటికల్స్, ఐటి, ఫిన్‌టెక్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, భద్రత వంటి కీలక రంగాలలో సహకారం గురించి చర్చించారు. సన్నిహితులకు అనుగుణంగా. సంబంధాలు, భాగస్వామ్యాన్ని వ్యూహాత్మక స్థాయికి పెంచామని, రాబోయే కాలంలో రెండు దేశాల మధ్య స్నేహం మరింత పెరుగుతుందని ఆశాభావంతో ఉన్నామని రెండు దేశాల అధినేతలు స్పష్టం చేశారు. దీని తరువాత, భారతదేశం %-% కువైట్ మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు కూడా జరిగాయి.

# పంచాయతీ పోరుకు మొదలైన ప్రక్రియ..!!
# నూతన రిజర్వేషన్‌లోనే ఎన్నికల నిర్వహణ..!!

## త్వరలోనే బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్‌కు టెండర్
## అన్ని వివరాలు 25లోగా టీపోల్‌లో నమోదు
## 3838 వార్డులు, 5,27,302 ఓటర్లు
## ఎన్నికల ప్రత్యేక అధికారులను నియమించిన కలెక్టర్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):పంచాయతీ పోరుకు ఎన్నికల ప్రక్రియ మొదలైంది. కొత్త రిజర్వేషన్‌లోనే ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తోంది. అందులో భాగంగానే త్వరలోనే బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్‌కు టెండరు పిలువనున్నారు. ఇందుకు ఎన్నికల కమిషన్, పంచాయతీ రాజ్ కమిషన్ నుంచి నోటిఫికేషన్ రావడమే తరువాయి. ఈ పాటికే జిల్లాకు ఎన్నికల సామగ్రి 50శాతానికి పైగా చేరుకున్నది. అందులో ప్రిసైడింగ్, రిటర్నింగ్ అధికారులకు సంబంధించిన అంశాలతో ఉన్న ప్రింటింగ్ పేపర్లు ఉన్నాయి. అయితే, ఇటీవల కలెక్టర్ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రతీ విభాగానికి ఒక జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించిన విషయం తెలిసిందే. ఏది ఏమైనా పంచాయతీ సమరానికి ఎన్నికల ప్రక్రియ మొదలు కావడంతో అధికారులు చకచకా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

డిసెంబరు 21 ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు కొనసాగుతున్నాయి. దీంతో గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నోచుకోవడం లేదని గుర్తించిన ప్రభుత్వం జనవరి చివరి వారం, లేదా ఫిబ్రవరి నెలలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులను సన్నద్ధం చేస్తున్నది. అందులో భాగంగానే ఈ నెల 7 నుంచి 12 వరకు మండలాల్లో ఓటరు ముసాయిదా తుది జాబితాను ప్రదర్శించారు. 16న మహబూబ్‌నగర్ కలెక్టర్ అప్రూవల్ తీసుకుని 17న మండలాల్లో ప్రదర్శించారు. 3838 పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అభ్యంతరాలు ప్రజల నుంచి రాకపోవడం వల అధికారులు ఎన్నికలను అదే పోలింగ్ కేంద్రాలలో నిర్వహించనున్నారు. ఎన్నికల నాటికి ఒకటి లేదా రెండు కేంద్రాల మార్పులు ఉండవచ్చని అధికారులు అంచనాకు వచ్చారు. జిల్లాలో 441 జీపీలలో 3838 వార్డులు ఉన్నాయి. అందులో 5,27,302 ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 2,62,558 ఉండగా, మహిళలు 2,64,736 ఓటర్లు ఉన్నారు. పురుషుల ఓట్ల కంటే మహిళల ఓట్లు2178 అధికంగా ఉన్నాయి. ఇతరుల ఓట్లు ఎనిమిది ఉన్నాయి.

### నూతన రిజర్వేషన్‌లోనే ఎన్నికలు

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంచాయతీ ఎన్నికలు పదేళ్లపాటు ఒకే రిజర్వేషన్ ఉంటుందని ప్రకటించి ఎన్నికలు నిర్వహించింది. రాష్ట్రంలో ప్రభుత్వ మార్పు జరగకపోతే పాత రిజర్వేషన్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించే వారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వస్తే కులగణన చేపడ్తామని ఆ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఆ మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టింది. దీని ప్రకారం రిజర్వేషన్లు మారే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల రాష్ట్ర మంత్రి సైతం నూతన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. దీంతో పాటు ముగ్గురు సంతానం కల్గిన వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేయడం పట్ల వెసులుబాటు కల్పించినట్లుగా తెలుస్తుంది. దీంతో ఎంతో కాలంగా ఎన్నికల్లో పోటీ చేయాలని ఆసక్తి ఉన్నా ముగ్గురు సంతానం ఉండటంతో పోటీ దూరంగా ఉన్న వారికి ఊరట లభించినట్లైంది.

### టీపోల్‌లో అప్‌లోడ్

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణకు ప్రత్యేకంగా నిర్ణయ అనే యాప్‌ను రూపొందించింది. ఆ యాప్‌లో టీ పోల్ పోర్టల్‌లో ఓటరు జాబితా వివరాలు, పోలింగ్ కేంద్రాలు వివరాలు ఈ నెల 25లోగా నమోదు చేయాలని ఆదేశించింది. నూతన ఓటరు ప్రక్రియ కోసం ఎలక్టోరల్ అధాకారులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే నాటికి నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు చేసుకునే వెసలుబాటును కల్పించింది.

### బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్‌కు టెండర్

ఎన్నిక ప్రక్రియకు కీలకమైన బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ చేయడానికి అధికారులు టెండర్లు పిలువనున్నారు. ఇప్పటికే జిల్లాకు ఎన్నికల సామగ్రి 50శాతానికి పైగా చేరింది. అందులో ప్రిసైడింగ్, రిటర్నింగ్ అధికారులకు సంబంధించిన అంశాలతో ఉన్న ప్రింటింగ్ పేపర్లు వచ్చాయి. త్వరలోనే అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇవ్వనున్నారు.

### ప్రత్యేక అధికారులను నియమించిన కలెక్టర్

గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రభుత్వం ఎప్పుడైనా నిర్వహించే అవకాశాలు ఉండటంతో కలెక్టర్ విజయేందిర బోయి పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రతీ విభాగానికి ఒక జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించింది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా నిర్వహించేందకు అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని ఇటీవల నిర్వహించిన అధికారుల సమీక్షలో ఆదేశించారు.

### ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం

ప్రభుత్వం ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా తమ శాఖ సిద్ధంగా ఉంది. అందుకు గ్రామ స్థాయిలోని పోలింగ్ కేంద్రాలను ఫైనల్ చేశాం. బ్యాలెట్ పేపర్ టెండర్ నోటిఫికేషన్ ఎన్నికల కమిషన్, పంచాయతీ రాజ్ కమిషన్ నుంచి రాగానే పిలుస్తాం.

## తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా 2వ మాసభలు



(జనం రిపోర్టర్ ):మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ వేతనాలను ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పదివేల జీతాలను వెంటనే అమలు చేయాలి. తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ టియుసిఐ అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదివారం వనపర్తి జిల్లాలోని ఆత్మకూర్ కళాశాల ఆవరణలో జరుగు జిల్లా మహాసభల్లో పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్స్ గత 25 సంవత్సరముల నుండి తక్కువ గౌరవ వేతనానికి సరిపడని బిల్లులతో సతమతమవుతూ ఈ వంట సీమను కొనసాగిస్తున్నారు. 25 సంవత్సరంల అవుతున్న ప్రభుత్వం కనీసం ఒక్కసారి కూడా వంట పాత్రలు ఇవ్వలేదు. వీరికి పని భద్రత లేదు నెల నెల బిల్లులు రాక నెలల తరబడి పెండింగ్లో ఉండటం వల్ల వర్కర్స్ అప్పులు తెచ్చి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది కోడిగుడ్డు అయిదు రూపాయలైతే ఏడు రూపాయలు మార్కెట్లో దొరుకుతుంది అదనంగా రెండు రూపాయలు భరించి కోడి గుడ్డును సప్లై చేయడం అనేది ఆచరణలో సాధ్యం కాని విషయం. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన ఆరోగ్యకరమైన పౌష్టికారాన్ని అందించాలంటే పెరిగే ధరలతో పోల్చి మెనూ బిల్లులు ప్రతి ఆరు నెలలకోసారి పెంచాలి. నేడు చెల్లిస్తున్న గౌరవ వేతనం 3000 మాత్రమే అవి కూడా సకాలంలో పడడం లేదు . వాస్తవంగా కనీస చట్టాన్ని అమలు చేస్తే 21000 రావాల్సి ఉంది. తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి సర్కార్ తమ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ ప్రకారం 10000 జీతాన్ని ఇచ్చి కార్మికులను తక్షణమే ఆదుకోవాలి. పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాకుండా నాణ్యమైన సన్న బియ్యం ఇవ్వాలి. మధ్యాహ్న భోజనం వర్కర్స్ ను ఇష్టం వచ్చినట్లు తొలగిస్తున్నారు. వీటికి స్వస్తి పలికి వారిని కొనసాగించాలి. 60 సంవత్సరములు వచ్చిన తర్వాత వర్కర్స్ కు రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ కింద 5 లక్షల రూపాయలు ఇవ్వాలి ప్రజా ప్రతినిధుల అధికారుల ఒత్తిడి తట్టుకొని అప్పులు చేసి వంటను కొనసాగిస్తున్నప్పటికీ వర్కర్స్ మీద తీవ్రమైన ఒత్తిడి జరుగుతా ఉంది. ఇన్ని సంవత్సరములుగా పాఠశాలలో పనిచేస్తే నేటికీ చాలామంది కార్మికులు చనిపోయారు ఒక్కరికి కూడా బీమా సౌకర్యం లేదు. ప్రభుత్వం స్పందించి బీమా సౌకర్యాన్ని కల్పించాల డ్రెస్ కోడ్ ఉండాలి. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులు ఎస్ గీతా బాయి అధ్యక్షులు గోవిందమ్మ ఉపాధ్యక్షులు నాగమ్మ ప్రధాన కార్యదర్శి హేమలత సాయ కార్యదర్శి బుచ్చన్న కోశాధికారి రంగన్న కమిటీ సభ్యులు పరమేష్ నిర్మల బాలస్వామి సంధ్య బలరాం నాగమ్మ చాంద్ బి కమిటీని మొత్తం 13 మందిని ఎందుకు ఇవ్వడం జరిగింది నలుగురిని కో ఆప్షన్ ఉంచుకోవడం జరిగింది.

## ఆలపాటి రాజా ని భారీ మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం



గుంటూరు(జనం రిపోర్టర్ ): గుంటూరు పట్టణం లో ఏటుకూరు రోడ్డులోని వివాహ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా పట్టభద్రుల ఆత్మీయ సమావేశం జరిగింది.రాష్ట్రాభివృద్ధికి, భావి భవిష్యత్తు కోసం వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసిన ఉద్యోగులు మరోసారి సత్తా చాటి ఆలపాటిని గెలిపించి, స్వర్ణాంధ్రలో భాగమవ్వాలని మన:పూర్వకంగా పిలుపునిస్తున్నాం.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) గారిని గెలిపించాలని కోరుతూ గుంటూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో కూటమి నేతలతో కలిసి పాల్గొని, ఆలపాటి రాజా చేసిన త్యాగానికి రుణం తీర్చుకునే అవకాశం మనందరికీ ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో వచ్చిందని కేంద్రం మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమావేశంలో అన్నారు. ఈ సమావేశానికి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మౌంట్ ఫోర్ట్ పాఠశాల నందు అంబరాన్ని అంటిన రజతోత్సవ వేడుకలు



రేపల్లె(జనం రిపోర్టర్ ):స్థానిక మౌంట్ ఫోర్ట్ పాఠశాల దిగ్విజయంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని రజతోత్సవ వేడుకలు ఎంతో ఆదివారం ఘనంగా నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు బిషప్ గారైన రెవరెండ్ ఫాదర్ భాగ్యయ్య చిన్న బత్తిని , మౌంట్ ఫోర్ట్ బ్రదర్స్ సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ జనరల్ రెవరెండ్ బ్రదర్ వర్గీస్ మండపటిల్ మరియు హైదరాబాద్ ప్రొవిన్సియల్ సుపీరియర్ రెవరెండ్ బ్రదర్ ఫైన్ అలెక్స్ ముఖ్యఅతిదులుగా విచ్చేసినారు. ముఖ్యఅతిథి అయిన బిష ప్ భాగ్యయ్య ప్రసంగిస్తూ పాఠశాల స్థాయిలో చిన్నారులు మంచి నడవడికను విద్యాబుద్ధులను నేర్చుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మరియు క్రిస్మస్ యొక్క ప్రత్యేకతను గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా బ్రదర్ వర్గీస్ మండపత్తి గారు మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తు ఎదుగుదల పునాది గురించి మంచి సూచనలు ఇచ్చారు. అంతేకాక మౌంట్ ఫోర్ట్ సేవా సంస్థలు వివిధ దేశాల యందు అనేక విద్య, వైద్య వివిధ సేవా రంగాలలో సేవలను అందించడం గురించి చెప్పారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని రతోత్సవాన్ని జరుపుకుంటున్న పాఠశాల యాజమాన్యాన్ని, సిబ్బందిని, విద్యార్థులను అభినందించారు. బ్రదర్ ఫైన్ అలెక్స్ మాట్లాడుతూ పాఠశాల ప్రగతికి కారణమైన వారందరినీ గుర్తుచేస్తూ సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాలలో రాణించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయుట జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు మంచి ఉద్దేశంతో, మంచి వేషధారణలతో ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో ఆకర్షింప చేసి, అంబరాన్ని అంటాయి అనటంలో అతిశయోక్తి లేదు. గత 25 సంవత్సరాలుగా ఈ పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషిచేసిన ప్రధానోపాధ్యాయులను వారికి సహకరించిన బ్రదర్స్ ను మరియు పూర్వ ఉపాధ్యాయ సిబ్బందిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు...



## గుంటూరు: హాస్టల్లోనే ఫార్మసీ విద్యార్థిని ప్రసవం



(జనం రిపోర్టర్ ):గుంటూరు కలెక్టర్, ఎస్పీ ఆఫీస్ కు కూత వేటు దూరంలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహంలో 19 ఏళ్ల ఫార్మసీ విద్యార్థిని ఆడబిడ్డకు జన్మనివ్వడం చర్చనీయాంశంగా మారింది. ప్రకాశం జిల్లా దర్శికి చెందిన విద్యార్థిని హాస్టల్లోనే ప్రసవించడంతో అధికారులు జీజీహెచ్ కి తరలించారు. ఈ ఘటనపై కలెక్టర్ నాగలక్ష్మీ వసతి గృహ సంక్షేమధికారి (హెచ్ డబ్ల్యూ ఓ) జయప్రదను సస్పెండ్ చేసి విచారణ కమిటీని ఏర్పాటు చేశారు.

## విజయనగరం జిల్లా,



కొత్తవలస (జనం రిపోర్టర్ ):ఉప్పలపాటి ఫౌండేషన్ సేవలు అభినందనీయం శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిడాక్టర్ ఉప్పలపాటి వెంకటపతి రాజు గారి సహకారంతో రూ.15 కోట్లతో, శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్మించిన కాన్సర్ ఆసుపత్రి ప్రారంభించిన ఎంపీ మరియు ఎమ్మెల్యేలు,100 పడకల కాన్సర్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎంపీ మతుకుమల్లి శ్రీ భరత్,ఎమ్మెల్యేలు కోళ్ల లలిత కుమారి, కొణతాల రామకృష్ణ, విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, మంగళ పాలెం గ్రామంలో ఉన్న గల శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ బాబు గారు ఆధ్వర్యంలో 15 కోట్లతో విజయశ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మించడం అభినందనీయమని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. ప్రారంభోత్సవానికి సిద్ధమైన ఆసుపత్రిని ఆదివారం సందర్భించి శిలాఫలకం ఆవిష్కరించారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందిస్తున్న ట్రస్ట్ చైర్మన్ జగదీశ్ సేవలను ఎంపీ భరత్ గారు కొనియాడారు. జామి మండలం అలమండ గ్రామానికి చెందిన ఉప్పలపాటి ఫౌండేషన్ అధినేత శ్రీ ఉప్పలపాటి వెంకటపతి రాజు



గారు 40 ఏళ్ళుగా అమెరికాలో స్థిరపడి సొంత ప్రాంతానికి సేవలందించాలన్న దృక్పథంతో ఆసుపత్రి నిర్మాణానికి ముందుకు రావడం సంతోషకరమని ఎంపీ మతుకుమిల్లి శ్రీ భరత్ ,ఎమ్మెల్యేలు కోళ్ల లలిత కుమారి, కొణతాల రామకృష్ణ కొనియాడారు. ఇక్కడికి వచ్చే రోగులకు చికిత్స వసతి ఉచితమని, మందులు పరీక్షలకు మాత్రం నామమాత్రపు రుసుము తీసుకుంటామని జగదీష్ బాబు తెలిపారు. ఈరోజు అనగా ఆదివారం కొత్తవలస మండలం మంగళపాలెం గ్రామంలో ఉప్పలపాటి ఫౌండేషన్ అధినేత శ్రీ ఉప్పలపాటి వెంకటపతిరాజు గారి సహకారంతో తన భార్య ఉప్పలపాటి విజయశ్రీ, జ్ఞాపకార్థంగా ఉప్పలపాటి విజయశ్రీ మెమోరియల్ క్యాన్సర్ ఆసుపత్రిని, శ్రీ గురుదేవా చారిట్రబుల్ ట్రస్ట్ వారు 100 పడకల క్యాన్సర్ ఆసుపత్రి నిర్మించడం జరిగింది. ఈ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యేలు కోళ్ల లలిత కుమారి, కొణతాల రామకృష్ణ, విశాఖపట్నం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి,టీడీపీ అధికార ప్రతినిధి గొంప కృష్ణ, లోక్ సత్తా నాయకులు బీశెట్టి బాబ్జి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ట్రస్ట్ అభిమానులు, కొత్తవలస మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి రాము, మండల తెలుగు యువత కోరుబిల్లి ఉపేంద్ర మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కలెక్టరేట్ కార్యాలయం లో పీ అధికారికంగా జి.వెంకటస్వామి వర్ధంతి వేడుకలు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):జిల్లా లో కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ హాలు లో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థ లు) సుధీర్, సాంఘీక సంక్షేమ అధికారి మల్లేశం, డివై. ఎస్ ఓ హనుమంతు రావు,తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వర్ధంతి కార్యక్రమంలో షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, హనుమంత రావు,శుక్రవర్ధన్ రెడ్డి, హాస్టల్ వార్డెన్లు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ధనుర్ మాసం సందర్భంగా 8వ పాశురము



రేపల్లె(జనం రిపోర్టర్ ):ధనుర్మాసాన్ని పురస్కరించుకుని స్థానిక ఉప్పూడి రోడ్లోవేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు భక్తులకు శ్లోకం చెప్పి దాని భావాన్ని వివరించారు.కీళ్ వానమ్ వెళ్ళెన్రు ఎరుమై శిఱు వీడు మేయ్ వాన్ పరన్దనకాణ్! మిక్కుళ్ళపిళ్ళైగళుమ్ పోవాన్ పోగిన్నారై ప్పోగామల్ కాత్తున్నై కూవువాన్ వన్దు నిన్నోమ్‌బీ కోదుకల ముడైయ పావాయ్! ఎళున్దిరాయ్, పాడిప్పఱై కొణ్డు మావాయ్ పిళన్దానై మల్లరై మాట్టియ దేవాది దేవనైచ్చెన్రు నామ్ శేవిత్తాల్ ఆవా వెన్రారాయ్ న్దు అరుళేలో రెమ్బావాయ్.భావం తెలియజేస్తూ తూర్పు దిక్కంతయు ఆకాశము తెల్లివారింది. గేదెలు మంచుమేత మేయటానికై విడువబడినాయి. అవి మేతకై స్వేచ్ఛగా తిరుగాడుతున్నాయి. తోటి గోపికలందరూ శ్రీకృష్ణుడు చేరక ముందుగనే అతని వద్దకు చేరవలెనని, అట్లు చేసిన అతడు చాల సంతోషించునని తలుస్తున్నారు. అందరును కలిసి గోష్ఠిగ పోవుటే మంచిదని యెంచి వారినందరినీ అచట నిలిపి నీ కొరకు వచ్చితిమి. నీకును అతనిని చేరుటకు కుతూహలముగనే వున్నదికదా! మరింక ఆలస్యమెందుకు? లెమ్ము! ఆశ్వాసురరూపుడైన కేశిని, చాణూర ముష్టికాదులను చీల్చి చెండాడిన శ్రీకృష్ణుని సన్నిధికి పోయి, మన నోమునకు కావలసిన 'పఱై' అనే సాధనమును పొందుదము. అతని రాకకు ముందే మనమటకు పోయిన అతడు 'అయ్యో! మీరు నాకంటే ముందుగనే వచ్చితిరే!' యని నొచ్చుకొని మన అభీష్టములను వెంటనే నెరవేర్చును.

**అవతారిక:**

క్రిందటి పాశురంలో భారద్వాజ పక్షులు చేసే కలకల ధ్వనిని విని అందులోని ధ్వనిని గ్రహించమంటున్నది. ఈమె సాయించిన మొత్తం తిరుప్పావై అంతా ధ్వని కావ్యమే. పైకి సాధారణ భాషగా కనబడినా అందులోని అంతరార్థం బహు విస్తృతమైనది. వేదోపనిషత్సారమైన యీ గ్రంథ ఆంతర్యాన్ని ప్రతివారు యెరిగి తీరవలసినదే అన్నదే ఆండాళ్ తల్లి చెప్పినది. ఈ ఎనిమిదవ పాశురంలో శ్రీకృష్ణ భగవానుని అనుగ్రహ విశేషాన్ని సంపాదించిన ఒక పరిపూర్ణురాలైన గోపిక తెల్లవారిపోయిననూ ఇంకా లేవలేదని గమనించి ఆమెను లేచిన వారందరితో కలిసి గోదాదేవి మేల్కొలుపుతున్నది. ఇది ఎనిమిదవ పాశురముఅని తెలియజేశారు.

## ఎం జె పి కళాశాలలో ఘనంగా గణిత దినోత్సవం



గుడిబండ (జనం రిపోర్టర్ ):స్థానిక మహాత్మ జ్యోతి బాపులే బీసీ బాలికల గురుకుల కళాశాలలో గణిత దినోత్సవంను కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ అధ్యక్షతన ఘనంగానిర్వహించారు ప్రఖ్యాత గణిత శాస్త్ర వేత్త అయిన శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు శ్రీనివాస్ రామానుజన్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర గణితశాస్త్రంలో చేసిన పరిశోధనల భారత దేశంలో యొక్క గొప్ప తనాన్ని ప్రపంచ దేశాల్లో పరిచయం చేయడం1729 సంఖ్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు ఈకార్యక్రమంలో విద్యార్థిలు చేసిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి విద్యార్థినిలు ప్రిన్సిపాల్ ప్రసాద్ ను, వైస్ ప్రిన్సిపాల్,లలితను, గణితద్యాపకులను శాలువ కప్పి పూల మాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకులు,పార్వతి,అర్చన అధ్యాపకులతో అనురాధ, శైలజ,బోధనేతర సిబ్బంది సందాని భాష, అనిలమ్మ విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

## సిమం ఆర్ ఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర



(కనిగిరి (జనం రిపోర్టర్ ):కనిగిరి నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందివివిధ అనారోగ్య సమస్యల కారణంగా చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 9 మంది లబ్దిదారులకు స్థానిక శ్యాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 19,68,731 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆదివారం అందజేశారు.ఆపదలో తమ కుటుంబాలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కి లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలీస్ శాఖతో కలసి సెమీ క్రిస్మస్

### కేకును కట్ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, (జనం రిపోర్టర్ ):నందిగామ,డిసెంబర్ 22: నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయం నందు ఆదివారం నాడు నందిగామ



నియోజకవర్గ పోలీస్ శాఖ ఏసిపి ఏబిజి తిలక్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు తో కలసి సెమీ క్రిస్మస్ కేకును కట్ చేసిన ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య.

## సుబ్బారావు సేవలు మెచ్చి మెడికల్ కిట్టు పంపిణీ



వేటపాలెం (జనం రిపోర్టర్ ):మండల పరిది లోని పందిళ్లపల్లి కి చెందిన పమిడాల సుబ్బారావు పేద ప్రజలకు చేస్తున్న వైద్య సేవలను గుర్తించి ఉచితంగా మెడికల్ సామాన్లు అందించడం జరిగింది. టిడిపి వేటపాలెం మండల జనరల్ సెక్రెటరీ పల్లపోలు బుల్లబ్బాయి కుమారుడు శ్రీనివాసరావు, గోవన సుబ్బారావు కుమారుడు నాగరాజు , చెరుకూరి బసవయ్య కుమారుడు రాంబాబు ఆర్థిక సాయం తో 10,000 రూపాయలు విలువగల కట్టుకు సంబంధించిన మెడికల్ కిట్టు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చుట్టు ప్రక్కల నాలుగు మండలాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. పేదరికంతో ఇబ్బంది పడుతూ వైద్యం చేయించుకోలేని వారికి ఇలాంటి సేవల అందించడంలో సుబ్బారావు కు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోటుపల్లి సర్పంచ్ సాంబయ్య, టిడిపి నాయకులు ఏరాసు భసవేశ్వరరావు, పి నాగార్జున అలాగే ప్రముఖులు సత్యనారాయణ, కృష్ణ, ప్రసన్న, సుబ్బారావు ,శ్రీనివాసరావు మరియు చికిత్స పొందుతున్న పేషెంట్స్ పాల్గొన్నారు.

## భారతదేశ ప్రజలకు అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలి..!!

### ప్రధాని మంత్రి మోడీ స్పందించి క్యాబినెట్ నుండి తొలగించాలి...!!

### కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యల పై నిరసన కార్యక్రమం..!!

### నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య మరియు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి శేఖర్ తెలిపారు..!!





(జనం రిపోర్టర్ ): పార్లమెంటు సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వాక్యాలకు నిరాశగా సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తల శేఖర్ అన్నారు.బుధవారం జరిగిన పార్లమెంటు సమావేశంలో అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వాక్యాలకు నిరసనగా నవపేట్ మండలలో బి బ్లాక్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బీసీ సెల్ ప్రెసిడెంట్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఎన్ఎస్ యుఐ ప్రెసిడెంట్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎస్టి సెల్ఫ్ ప్రెసిడెంట్ మండల మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ వార్డ్ మెంబర్లు మండల గ్రామ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ రేపు ఉదయం 10 గంటలకు నవపేట్ మండల కేంద్రంలోని చౌరస్తా లో అదేవిధంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం ఉంటుందని మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి యువజన సంఘాలను నాయకులు హాజరై పాల్గొని ఇట్టి కార్యక్రమాని విజయం విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## సుజాతమ్మ పార్ధివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి



మడకశిర (జనం రిపోర్టర్ ):గుడిబండ మండలం కే ఎన్ పల్లిలో టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి సురేష్ వదినమ్మ సుజాతమ్మ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర మండలం బుళ్ళసముద్రం దగ్గర శనివారం తెల్లవారుజామున కె.ఎన్ పల్లి గ్రామానికి చెందిన రోడ్డ ప్రమాదంలో సుజాత తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్సలో ఉన్న ఆస్పత్రుల్లో సుజాతమ్మ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందడంతో మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,,మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిలో సుజాతమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు సుజాత భర్త అయిన నాగేంద్రని ఓదార్చి అండగా మేము ఉంటామని భరోసా కల్పించారు

## మంచి ప్రవర్తనతో జీవించండి

### రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై మాధవ రావు



(హనుమంతునిపాడు (జనం రిపోర్టర్ ):రౌడీ షీటర్లు, దొంగలు తమ పాత జీవితాన్ని వదిలి ఇక మీదట మంచి ప్రవర్తనతో సమాజంలో జీవించాలని హనుమంతుని పాడు ఎస్సై కే. మాధవరావు అన్నారు. ఆదివారం మండలంలోని పలువురు రౌడీషీటర్లకు, దొంగలకు పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాంటి చెయ్యడం వలన జైలు జీవితం గడపడమే కాకుండ కుటుంబం రోడ్డున పడుతుందని వారికీ తెలిపారు. గ్రామాలలో గొడవలు సృష్టిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సైతోపాటి పోలీస్ సిబ్బంది ఉన్నారు

## : అల్లు అర్జున్ పుష్పా-2 ఘటన పై ప్రెస్ మీట్ లో అన్న మాటలు వెనక్కి తీసుకొని

### ముఖ్య మంత్రి కి క్షమాపణ తెలుపాలి...

### కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:డిసెంబర్ 22. అల్లు అర్జున్ పుష్పా-2 ఘటన పై అసెంబ్లీ లో వచ్చిన సదర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగం తర్వాత, ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్చతాపం వ్యక్తం చేస్తారు అనుకుంటే దానికి భిన్నంగా తన పేరు ప్రతిష్టలకు భంగం కలిగిందని అనటం సరికాదు. మీ అభిమానీ, మీ సినిమా కి చూడడానికి వచ్చి మరణిస్తే కనీసం తెలుసుకోలేని స్థితిలో ఉన్న మీరు మీ అభిమానులకు ఏం సందేశం ఇస్తున్నారో చెప్పాలి, మరణించిన కుటుంబానికి పరామర్శించడానికి లీగల్ సమస్య వచ్చిందని అన్న మీరు అసలు రిమాండ్ ఖైదీ గా బెయిల్ పైన ఉండి ప్రెస్ మీట్ ఎలా పెడతారు...? ఇప్పటికైనా మీ ఆత్మ పరిశీలన చేసుకొని మీరు ప్రెస్ మీట్ లో అన్న మాటలు వెనక్కి తీసుకొని, రాష్ట్ర ముఖ్య మంత్రి కి క్షమాపణ తెలిపి బాధిత కుటుంబాన్ని ఆదుకొని, భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భాద్యత వహించాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.

## తండ్రి లేని పెళ్లి కూతురికి అడ్లూరి ఆశీర్వాదం



జనం రిపోర్టర్.(జనం రిపోర్టర్ ): రాజారాంపల్లి గ్రామానికి చెందిన పాములపర్తి సుజాత నాగేష్ ల ద్వితీయ కూతురు లాస్య వివాహం ఆదివారం స్థానిక ఎస్ఆర్ గార్డెన్ లో జరిగినది. నూతన దంపతులు లాస్య, అనంత చారి లను ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అక్షింతలు వేసి ఆశీర్వదించి, నిండు నూరేళ్ళు సంతోషకరమైన వివాహ జీవితాన్ని గడపాలని ఆశించి శుభాకాంక్షలు తెలిపారు.

**కాగా పెళ్లి కూతురు తండ్రి గత కొన్నేళ్ల క్రితం మృతిచెందాడు.**

కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వెల్గటూరు మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోంశెట్టి రమేష్ పటేల్, కాంగ్రెస్ పార్టీ యువజన ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ అధికార ప్రతినిధి గాజుల విజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు పూదరి రమేష్, సామాజిక మాధ్యమాల్ల ప్రచార కార్యదర్శి గెల్లు శ్రీనివాస్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వెల్గటూరు డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్ విశ్వకర్మ, బీసీ సెల్ ఎండపల్లి మండల ఉపాధ్యక్షుడు గాజుల లక్ష్మణ్, గాండ్ల చంద్రమౌళి, మ్యాకల సంతోష్ యాదవ్, సంగ రమేష్ యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



మడకశిర (జనం రిపోర్టర్ ):మడకశిర పట్టణంలో యాదవ కల్యాణ మంటపం లో జక్కెపల్లి గడ్డం నరసేగౌడ్ సోదరుడు వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి.హెచ్ఆర్ పాళ్యం అశ్వతప్ప కుమార్తె శివాలయంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నరసింహులు కుమార్తె వివాహ వేడుకలు మడకశిర టీటీడీ కల్యాణ మంటపంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజ్ వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి కౌన్సిలర్లు అంజన్ ఆన్సర్ ఖాన్ శివ సర్పంచ్ రంగనాథ్ సుదీర్ రెడ్డి హారన్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మంజునాథ్ పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు

## విజయనగరం జిల్లా కొత్తవలస



(జనం రిపోర్టర్ ):నేతల సమక్షంలో రవికుమార్ జన్మదిన వేడుకలుఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గొరపల్లి రవికుమార్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా ఆదివారం సందడిగా సాగాయి. కొత్తవలస మండలం మంగళ పాలెం గ్రామంలో ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశాఖపట్నం ఎంపీ, శ్రీభరత్, శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే లలిత కుమారి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ సమక్షంలో కేకు కత్తిరించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ, కొత్తవలస మండల అధ్యక్షులు గోరపల్లి రాము, పలువురు నాయకులు, కొత్తవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ షణ్ముఖరావు ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## ఉర్దూ ఘర్ షాది ఖానాను మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ గా అభివృద్ధి చేయమని : ఎమ్మెల్యే కి వినతిపత్రం....



కుతుబుల్లాపూర్,(జనం రిపోర్టర్ ): కుతుబుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 గాజుల రామారం డివిజన్ ప్రకాశం పంతులు నగర్ లోని ఉర్దూ ఘర్ షాదీ ఖానా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి ఉర్దూ ఘర్ షాదీ ఖానాను ప్రజల సౌకర్యార్థం మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ గా అభివృద్ధి చేయాలని వినతి పత్రం అందజేశారు.



ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేసే కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ 2015 సంవత్సరంలో వారి సొంత నిధులతో శిధిలావస్థలో ఉన్న "ఉర్దూ ఘర్ షాదీ ఖానా"ను పునఃనిర్మాణం గావించి ఎంతో అభివృద్ధి చేశారు. ప్రస్తుతం ప్రకాశం పంతులు నగర్ లో సుమారు 15 వేల ముస్లిం కుటుంబాలు నివాసం ఉంటున్నారని రోజు రోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజల సౌకర్యార్థం ఉర్దూ ఘర్ షాది ఖానను మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ గా అభివృద్ధి చేయాలని ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం మీతోనే సాధ్యమని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ జీవితంలో డబ్బు శాశ్వతం కాదని, ప్రజాసేవయే ముఖ్యం. అభివృద్ధి మాటల్లో కాదు చేతల్లో ఉండాలని బలంగా నమ్మే వ్యక్తిని తానన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిత్యం పనిచేస్తూనే ఉంటానని, రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం ఖాన్, ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, నాయకులు సయ్యద్ రషీద్, సయ్యద్ జహీరుద్దీన్, లాల్ మొహమ్మద్, హాసన్ ఖాన్, మిర్జా రషీద్ బేగ్, నుస్రత్, ఇబ్రహీం ఖాన్, సలీం, ఖలీల్ అహ్మద్, సయ్యద్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## పివి రావు ఆశయాలను కొనసాగిస్తాం

### 341 ఆర్టికల్ ను సవరించాలి దేశవ్యాప్త వర్గీకరణ జరగాలి

దళితులు మధ్య చిచ్చుపెట్టాలని రాజకీయపార్టీలు సూస్తున్నాయి




(కనిగిరి (జనం రిపోర్టర్ ):సివి రావు హాస్యాలను కొనసాగించడం మాలల ఏకైక లక్ష్యమని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు కొటికల బాలబాదుర్ల, కోటపాటి రమణ అన్నారు. ఆదివారం పివి రావు వర్ధంతిని పురస్కరించుకొని కనిగిరిలోని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య,మాలల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి శాంతరాజు మాట్లాడుతూ వర్గీకరణ మాలలు వ్యతిరేకం కాదని కానీ రాజకీయ పార్టీలు వారి లబ్ధి కోసం దళితుల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఇటువంటి కుయుక్తులను నమ్మవద్దని అన్నారు. రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదుగుదలను మనువాద పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ ఎర్రజాల బాల నారాయణ కనిగిరి మాలల ఐక్యవేదిక అధ్యక్షులు స్వర్ణ యానాది కార్యదర్శి కలవకూరి శాంతరాజు, దమ్ము శ్రీనివాసులు, రిటైర్డ్ విఆర్ఓ కలుకూరి,వెలుగొండయ్య, రిటైర్డ్ విద్యుత్ ఏఇ మురహరి వెంకటేశ్వర్లు,ఆత్మకూరి బాలయ్య, దమ్ము బాల చెన్నయ్య,జనుమాల విశ్వనాథం, జొన్నలగడ్డ ధర్మేందర్,యనమాల నరసింహులు, పాపా బత్తిని లింగపూజ, కల్లు వెంకటనారాయణ,జొన్నలగడ్డ పరుశురాం తదితరులు పాల్గొన్నారు

## ఐఎన్టియుసి ఆధ్వర్యంలో కాక వెంకటస్వామి పదవ వర్ధంతి....




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:డిసెంబర్ 22. సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, స్థానిక జనక్ భవన్ లో కాక వెంకటస్వామి పదవ వర్ధంతి కార్యక్రమం ఐఎన్టియుసి ఆర్ జి 1 వైస్ ప్రెసిడెంట్ కె. సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పెద్దపల్లి జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు వడ్డేపల్లి దాస్ హాజరయి మాట్లాడారు. ఈ సంధర్బంగా కాక వెంకటస్వామి అక్టోబర్ 5 1929 లో హైద్రాబాద్ లో జన్మించి, భవన నిర్మాణ కార్మికుడిగా తన జీవన ప్రస్థానం మొదలెట్టి ఇరవయి సంవత్సరాల వయసులోనే ఎన్నో ఉద్యమాలు చేసి కార్మిక నాయకుడిగా ఎదిగి ప్రైవేటు, కాంట్రాక్టు ఉద్యోగుల కు సిఎంపీఎఫ్ ఇప్పించిన ఘనత కాక వెంకట స్వామి దని కొనియాడారు. అంతే కాకుండా కాక కేంద్ర కార్మిక శాఖ మంత్రి గా ఉన్నప్పుడు ఒక్క సింగరేని కార్మికులకే కాకుండా, దేశము లోని అప్పటి ఆరు లక్షల మంది బొగ్గుగని కార్మికులకు థర్డ్ బెన్ఫిట్ కింద పెన్షన్ ఇప్పించిన ఘనత కాక వెంకటస్వామి ధని తెలిపారు. ఇంకా ఈ కార్ర్యమంలో ఐఎన్టియుసి ఆర్జి రీజియన్ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్ (ట్రైసన్ శ్రీను), బ్రాంచ్ కమిటీ కార్యదర్శి గడ్డం వెంకన్న ఎదులా పురం శ్రీనివాస్, దుబాసి వెంకటస్వామి, బుచ్చిరెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్త,దితరులు పాల్గొన్నారని వైస్ ప్రెసిడెంట్ సదానందం పేర్కొన్నారు.

### ఘనంగా ఏ ఇ ఎల్ సి. ఐ ఆర్ ఐ ఈ ఎఫ్ చర్చిలలో క్రిస్మస్ వేడుకలు




రేపల్లె (జనం రిపోర్టర్ ):క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఏ ఈ ఎల్ సి, ఐ ఆర్ ఈ ఎఫ్ చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం స్థానిక ఏ ఈ ఎల్ సి చర్చిలో మహిళలు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చెరుకూరి కుసుమకుమారి వాక్యోప దేశం చేస్తూ 2024 సంవత్సరాల క్రితం ఏసుక్రీస్తు నరవకారుడుగా కన్యైన మరియ గర్భము నందు జన్మించారు అని తెలియజేశారు. సర్వ మానవాళి పాప పరిహారార్థం ఏసుక్రీస్తు ఈ లోకంలో నరావతారుడిగా జన్మించారన్నారు. నిజమైన క్రిస్మస్ అంటే ఏసుక్రీస్తు తమ హృదయాల్లో జన్మించాలని సూచించారు . ప్రతి ఒక్క క్రైస్తవుడు పేదరికంలో ఉన్న వారికి సహాయం చేసి వారు కూడా పర్వదినాన్ని జరుపుకునేలా చూడటం నిజమైన క్రిస్మస్ అన్నారు ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని తెలియజేశారు. క్రీస్తు పుట్టకను




పురస్కరించుతనే ప్రపంచ దేశాలు క్రిస్మస్ వేడుకలను నెలరోజులు పర్వదినాన్ని జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు క్రైస్తవులకు అత్యంత ప్రాముఖ్యమైన పండుగ ఏసుక్రీస్తు జన్మదినమని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఎల్ సి చర్చి పాస్టర్ రెవరెండ్ పుట్ట అబ్రహం , డిలీట్ జి ప్రశాంత్ కుమార్ సిహెచ్ శాంభోస్ కమిటీ సభ్యులు ఆర్ నిఖిల్ దేవ్ జి శామ్యూల్ రాజ్ పి రమేష్ జి ఆనంద్ బాబు కే డానియల్ పిసిసి నెంబర్లు ఎం పరిమళగీత సిహెచ్ డానియల్ రాజు ఆర్ సువర్ణ కుమారి ఎం విజయ్ కుమార్ కే రాజభూషణం, సంఘస్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా క్వయర్ వారు పాడిన పాటలు ఎంతో ఆధ్యాత్మికంగా ఉన్నాయి

## పలు వివాహ వేడుకలో పాల్గొని

### వధూవరులను ఆశీర్వదించిన వైకాపా ఇన్చార్జ్ ఈరలక్కప్ప



మడకశిర (జనం రిపోర్టర్ ):అగలి మండల పరిధిలోని హల్లికేర గ్రామం నందు గుడిబండ మండలం జవనడుకు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు మైలారప్ప కుమారుడు అమృత్ కుమార్ వెడ్స్ మమత వివాహ కార్యక్రమానికి పాల్గొని మరియు మడకశిర పట్టణంలోని చంద్రమౌళీశ్వర,టీటీడీ కళ్యాణమంటపం నందు జరిగిన ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైనా మడకశిర నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమాల్లో హల్లికెర సర్పంచ్ ముద్దరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ జాయింట్ సెక్రెటరీ గిరిధర్ మండల బీసీ సెల్ అధ్యక్షులు పాండు మాజీ డీలర్ పుట్లింగప్ప, వార్డ్ మెంబర్ రేకులకుంట హనుమంతరయప్ప,నటరాజ్ వైఎస్ఆర్ సీపీ నాయకులు లింగరాజు,ఈరన్న, రాజు గౌనపల్లి నరసింహ, హారే సముద్రం లక్ష్మీనారాయణ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు

## కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి :



ఇబ్రహీంపట్నం,(జనం రిపోర్టర్ ): ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేశ్వరరావు పేట గ్రామానికి చెందిన జంగిటి నవీన్ (32), జంగిటి చిన్న నర్సయ్య (45) లు జంతువుల వేట కోసమని శనివారం రాత్రి అడవికి వెళ్లారు. రాజేశ్వరావుపేట్ గ్రామ శివారు మహాజన్ వెంకటేశ్వర్ కి చెందిన మామిడి తోట వద్ద జే%శీ%గిటి చిన్న నర్సయ్య అంతకు ముందే అడవి పందుల కోసం ఎలక్ట్రిక్ వైర్ తో ఫెన్సింగ్ వైర్ కి కరెంట్ షాక్ పెట్టి ఉంచగా అది తెలియని జంగిటి నవీన్ అటువైపు వెళ్లగా ఆ వైరు కాలికి తాకడం వలన మరణించినాడని, నా భర్తను ఇంటి దగ్గర నుండి తీసుకెళ్లి అక్కడ ప్రమాదకరంగా కరెంట్ షాక్ పెట్టి ఉంచిన జంగిటి నర్సయ్య పై చట్టమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య జంగిటి రజిత ఫిర్యాదు మెరకు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## హెూంమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేేయి సిడబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి



**మడకశిర(జనం రిపోర్టర్ ):మడకశిర మండలంలోని నీలకంఠాపురం స్వగ్రాములు సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్లమెంటులో జరిగిన చర్చ సందర్బంగా అధికార పక్షం మరీ ముఖ్యంగా బీజేపి దేశ ప్రజలకు ఎటువంటి సందేశాన్ని యివ్వ దలచిందో అర్థం కాలేదు మన రాజ్యాంగం సమస్త దేశ ప్రజలను, ప్రాంతాలకు, భాషలకు,మతాలకు కులాలకు అతీతంగా అందరినీ కలిపి వుంచి భిన్నత్వం ఏకత్వాన్ని కాపాడుతున్న పవిత్ర గ్రంథం,బాబా సాహెబ్ అంబెద్కర్ అందించిన మన రాజ్యాంగం ఆనాడు కాంగ్రెస్ పార్టీ మరియు పార్టీ పెద్దలు అంబేద్కర్ గారి విశిష్ట జ్ఞానాన్ని గుర్తించి వారిని రాజ్యాంగ రచనా కమిటీ కీ చైర్మన్ భాద్యతలు అప్పగించి తగు రీతిన గౌరవించింది, ఆసందర్బంగా అనేక మంది వారి వారి అభిప్రాయాలను వ్యక్త పరిచారు.అంతిమంగా బాబా సాహెబ్ ఆలోచలకు అనుగుణంగా రాజ్యాంగం నిర్మాణం జరిగి,జవహర్ లాల్ నెహ్రూ,సర్దార్ పటేల్, మౌలానా అబుల్ కలాం అజాద్ వంటి నాయకుల సహకారంతో ఆమోదం పొందింది రాజ్యాంగం యొక్క 75 సంవత్సరాల ఘన చరిత్రలో దేశ నిర్మాణంలో భాగమైన పెద్దలను వారి త్యాగాలను, దూరదృష్టిని చిన్నది చేసి చూపే అల్ప బుద్ధి, హెూం మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి డిమాండ్**

## చేబ్రోలు రెండు పూరీళ్లు దగ్ధం.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):చేబ్రోలు మండలం సుద్ధపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో కోడూరి ప్రభుదాస్,కొమ్ము తంబి,కిరణ్ కుటుంబానికి చెందిన రెండు పూరీళ్ళు ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో 3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహావీర్ సింగ్ ఆరవ వర్ధంతి సందర్భంగా యాబై వేల రూపాయల విరాళం -ఘన నివాళులర్పించిన రఘువీర్ సింగ్

పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ .



జూలపల్లి, (జనం రిపోర్టర్ ):పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ నాన్న అయినటువంటి మహావీర్ సింగ్ వర్ధంతి సందర్భంగా జూలపల్లి మండల కేంద్రంలోని వారి వ్యవసాయ క్షేత్రంలో గల స్వర్గీయ మహావీర్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ గత పదహారు సంవత్సరాలుగా నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుండడంతోపాటు ఆరు సంవత్సరాల నుండి వారి జ్ఞాపకాలతో మరిన్ని సేవా కార్యక్రమాలను జూలపల్లి మండల నిరుపేద కుటుంబాలకు అందించడం జరిగిందని, ఈరోజు వారి 6వ వర్ధంతి సందర్భంగా నేనున్నా స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యుల కోరిక మేరకు నేనున్నా ఫౌండేషన్ కి యాభై వేల రూపాయలు అక్షరాల యాభై వేల రూపాయల చెక్కును అందించడమే కాకుండా జూలపల్లి మండలంలో భవిష్యత్తులో ప్రతీ నిరుపేద కుటుంబంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి సిద్ధంగా ఉంటామని, అంతేకాకుండా ఇప్పటి నుండి జూలపల్లి మండల స్థాయిలో అత్యున్నత మార్కుల ద్వారా ఉత్తీర్ణులైన వారికి విద్యార్థినీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహం తోపాటు సన్మాన కార్యక్రమం ఉంటుందని, ఈరోజు ఆరవ వర్ధంతి సందర్భంగా మహావీర్ సింగ్ సేవలను కొనియాడుతూ వారి మిత్రుడైన లోక లింగారెడ్డి ని, కొంజర్ల వెంకటయ్య ని ముఖ్య అతిథులుగా ఆహ్వానించి, వారిని కీర్తిశేషులు మహావీర్ సింగ్ కుటుంబ సభ్యులందరూ కలిసి మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించిన అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఓదెల జెడ్పిటిసి సభ్యులు గంట రాములు, కొంజర్ల వెంకటయ్య గారు, నాయకులు పొలగాని సతీష్, మెండ మల్లేశం, పూరెల్ల గంగయ్య గౌడ్, లక్కాకుల శ్రీనివాస్, చొప్పరి శేఖర్, రేషవేని మల్లేశం, నిట్టు కొంరయ్య, తొంటి రాజేశం, లంక తిరుపతి, డైరెక్టర్ మల్లేశం, మేర శ్రీనివాస్, ఇలియాస్ అంకూస్, బాణాల కొంరయ్య, గ్యాస్ వెంకన్న, తాజోద్దీన్, ఏం డి సల్మాన్, మల్లారపు అంజి, పల్లె సురేష్ గౌడ్, వంగపల్లి వెంకటరమణ, గుండు సాగర్ గౌడ్, లక్షట్టి సాయి, సతీష్, అబ్బుమియా, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా పావులు కదపడంలో నారా దేవాన్ష్ ప్రపంచ రికార్డు

### చెస్ లో అసమాన ప్రతిభ

అమరావతి, మంత్రి నారా లోకేష్ తనయుడు దేవాన్ష్ చెస్ లో వేగవంతంగా పావులు కదపడంలో ప్రపంచ రికార్డు సాధించాడు. 9 ఏళ్ల నారా దేవాన్ష్ "వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ - 175 పజిల్స్" ప్రపంచ రికార్డును సాధించాడు. ప్రతిష్టాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ నుండి అధికారిక ధృవీకరణను అందుకున్నందుకు నారా కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది. వ్యూహాత్మకమైన ఆటతీరు, థ్రిల్లింగ్ ప్రదర్శనతో యువ చెస్ ప్రాడిజీ నారా దేవాన్ష్ "చెక్‌మేట్ మారథాన్" పేరుతో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఈ రికార్డ్‌లో దేవాన్ష్ క్రమక్రమంగా సవాలు చేసే చెక్‌మేట్ పజిల్‌ల క్రమాన్ని పరిష్కరించాడు. ప్రసిద్ధ చెస్ సంకలనం నుండి ఎంపిక చేసిన 5334 సమస్యలు, కలయికల ద్వారా ఈ పోటీని రూపొందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శకత్వంతో దేవాంశ్ ఈ రికార్డును సాధించగలిగాడు. మరో 2రికార్డులు కూడా దేవాన్ష్ సొంతం ఇదిలావుండగా ఇటీవల దేవాన్ష్ మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా సాధించాడు. అతను 7 డిస్క్ టవర్ ఆఫ్ హనోయిని కేవలం 1నిమి 43సెకన్లలో పూర్తి చేసాడు. 9 చెస్ బోర్డ్‌లను కేవలం 5నిమిషాల్లో అమర్చాడు, మొత్తం 32 ముక్కలను వేగవంతంగా సరైన స్థానాల్లో ఉంచాడు. దేవాన్ష్ ప్రపంచ రికార్డు ప్రయత్నాలను న్యాయనిర్ణేతలు, లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టుదల, కృషి ద్వారా తమ కలలను సాధించవచ్చని దేవాన్ష్ నిరూపించాడు. ఇది భారతీయ పిల్లల అపారమైన ప్రతిభకు, వారిలో దాగివున్న అత్యుత్తమ నైపుణ్యాలకు మచ్చుతునక. సరైన ఎక్స్‌పోజర్, మార్గదర్శకత్వంతో మన పిల్లలు ఉన్నతస్థానానికి చేరుతారనడానికి దేవాన్ష్ నిదర్శనం. దేవాన్ష్ మెరుగువేగాన్ని కళ్లారా చూశాను పిన్నవయసులో తనయుడు దేవాన్ష్ సాధించిన ఈ విజయంపై తండ్రి లోకేష్ స్పందిస్తూ... "దేవాన్ష్ లేజర్ షార్ప్ ఫోకస్‌తో శిక్షణ పొందడం నేను ప్రత్యక్షంగా చూశాను. క్రీడను ఉత్సాహంగా స్వీకరించాడు. అతను గ్లోబల్ అరేనాలో భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చారిత్రాత్మక ప్రదర్శనల నుండి ప్రేరణ పొందాడు. దేవాన్ష్ కు చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి నేను ధన్యవాదాలు చెబుతున్నాను" అన్నారు. ఈ ఈవెంట్ కోసం దేవాన్ష్ గత కొన్ని వారాలుగా రోజుకు 5-6 గంటల పాటు శిక్షణ పొందుతున్నాడు. దేవాన్ష్ కోచ్ కె. రాజశేఖర్ రెడ్డి ఈ విజయంపై స్పందిస్తూ "దేవాన్ష్ సృజనాత్మకంగా చెస్ నేర్చుకునే ఒక డైనమిక్ విద్యార్థి. 175 సంక్లిష్టమైన పజిల్స్‌ని ఆసక్తిగా పరిష్కరించగలిగిన ఆయన మానసిక చురుకుదనం అపారం. అతని చదరంగం ప్రయాణంలో ఇదొక మైలురాయి అని నేను విశ్వసిస్తున్నాను" అన్నారు.

## అస్థిరంగా విదేశీ పెట్టుబడులు.. ఫైనాన్సియల్స్‌లో అత్యధిక వాటాల విక్రయం..!ః

2024లో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ) పెట్టుబడులు మాత్రం అస్థిరంగా ఉన్నాయి. ప్రతి నెలా వివిధ సెక్టార్లలో వాటాలు కొనుగోలు చేస్తున్న విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ).. ఈ ఏడాది కాలంలో ఫైనాన్సియల్, ఆయిల్ అండ్ గ్యాస్ సంస్థల్లోనే రూ.లక్ష కోట్లకు పైగా వాటాలు విక్రయించారు. వివిధ రంగాల్లో విదేశీ పెట్టుబడులకు కేంద్రం ద్వారాలు తెరుస్తోంది. దేశీయ స్టాక్ మార్కెట్లు మొదలు వివిధ సంస్థల్లో విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెడుతుంటారు. అయితే, 2024లో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ) పెట్టుబడులు మాత్రం అస్థిరంగా ఉన్నాయి. ప్రతి నెలా వివిధ సెక్టార్లలో వాటాలు కొనుగోలు చేస్తున్న విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ).. ఈ ఏడాది కాలంలో ఫైనాన్సియల్, ఆయిల్ అండ్ గ్యాస్ సంస్థల్లోనే రూ.లక్ష కోట్లకు పైగా వాటాలు విక్రయించారు. ప్రతి నెలా ఐదు సెషన్లలో వాటాలు విక్రయిస్తుంటే, ఏడు రెట్లు కొనుగోలు చేస్తున్నారు. ఈక్విటీ మార్కెట్లలో ఎఫ్ పీఐల పెట్టుబడులు ఈ నెలలో ఇప్పటి వరకూ రూ.6,770 కోట్లు మాత్రమే ఉన్నాయి. జనవరి, ఏప్రిల్, మే, అక్టోబర్, నవంబర్ నెలల్లో ఎఫ్‌పీఐ పెట్టుబడులు భారీగా ఉపసంహరించారు. అక్టోబర్ నెలలో గరిష్టంగా రూ.94,017 కోట్లు, జనవరి-మే మధ్య రూ.25 వేల కోట్లకు పైగా వాటాల్లో ఎఫ్?పీఐ నిధులు ఉపసంహరించారు. మరోవైపు, సెప్టెంబర్‌లో అత్యధికంగా రూ.57,724 కోట్లు, మార్చిలో రూ.35,098 కోట్లు, జూలైలో రూ.32,365 కోట్ల విలువైన వాటాలు కొనుగోలు చేశారు.ఫైనాన్సియల్ రంగంలో అత్యధికంగా రూ.53,942 కోట్ల విలువైన వాటాలు విక్రయించారు. జనవరిలో రూ.30,013 కోట్లు, అక్టోబర్ నెలలో రూ.26,139 కోట్ల వాటాలను విక్రయించారు. నాలుగు నెలల్లో ఫైనాన్సియల్ రంగంలో పెట్టుబడులు ఉపసంహరించారు. సెప్టెంబర్ నెలలో రూ.50,851 కోట్ల విలువైన వాటాలను ఎఫ్ఐఐలు విక్రయించారు. ఈ నెల 15 నాటికి ఎఫ్ఐఐలు రూ.50,851 కోట్ల విలువైన వాటాలు ఉపసంహరిస్తే, వాటిల్లో అక్టోబర్, నవంబర్ నెలల్లోనే అత్యధిక వాటాల విక్రయం ఉంటుంది. ఎఫ్ఎంసీజీలో రూ.19,057 కోట్లు, ఆటోమొబైల్ అండ్ ఆటో కంపోనెంట్స్

## ఉత్తర భారతాన్ని వణికిస్తున్న చలి.. జమ్ముకాశ్మీర్‌లో మైనస్ డిగ్రీలు



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తర భారత్‌ను వణికిస్తోంది. దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఆదివారం ఉదయం 5.30 గంటలకు కనిష్ట ఉష్ణోగ్రత 8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఆదివారం ఉదయం సప్దర్‌జంగ్ మరియు పాలెం ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు వరుసగా 7.3 డిగ్రీలు, 8.8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. వాయు నాణ్యతా సూచీ (ఎక్యూఐ) '398' చాలా పేలవమైన కేటగిరీలో కొనసాగుతోంది. పొగమంచు కారణంగా దృశ్యమాన్యత (విజిబిలిటీ) తక్కువగా ఉన్నట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) పేర్కొంది. శనివారం ఉదయం 7 గంటలకు ఎక్యూఐ 388గా నమోదైంది. రాజస్థాన్‌లోనూ చలి తీవ్రత కొనసాగుతోంది. అజ్మీర్ నగరంలో తీవ్ర పొగమంచు కమ్ముకుంది. కనిష్ట ఉష్ణోగ్రత 11 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. జమ్ముకాశ్మీర్‌లో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు పడిపోయాయి. శ్రీనగర్‌లో ఆదివారం ఉదయం 8.30గంటల ప్రాంతంలో -3.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. దాల్ సరస్సు గడ్డ కట్టింది.

## రాహుల్ గాంధీకి కోర్టు నోటీసులు



లక్నో : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కుల గణనపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి బరేలీ జిల్లా కోర్టు నోటీసులు జారీ చేసింది. జనవరి 7న కోర్టుకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని పంకజ్ పాఠక్ అనే వ్యక్తి న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. రాహుల్ వ్యాఖ్యలు దేశంలో అంతర్యుద్ధం, విభజన, అశాంతిని ప్రేరేపించే అవకాశం ఉందని, న్యాయపరమైన జోక్యం అవసరమని ఆరోపిస్తూ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. ముందుగా ప్రత్యేక ఎంపీ,ఎమ్మెల్యే కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా విచారణకు తిరస్కరించింది. దీంతో తాజాగా తాను జిల్లా కోర్టును ఆశ్రయించగా విచారణ చేపట్టిన కోర్టు రాహుల్ గాంధీకి నోటీసులు పంపినట్లు పిటిషనర్ తెలిపారు.

### హైదరాబాద్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో

హైదరాబాద్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కులగణనపై రాహుల్ గాంధీ మాట్లాడారు. బీజేపీపై విమర్శలు గుప్పిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో ఆర్థిక, సంస్థాగత సర్వే నిర్వహిస్తామని చెప్పారు. "ఇతర వెనుకబడిన తరగతులు (ఓబీసీలు), షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు), మైనారిటీలకు చెందిన వారు ఎంత మంది ఉన్నారో తెలుసుకోవడానికి మొదట దేశవ్యాప్త కుల గణనను నిర్వహిస్తాం. ఆ తర్వాత ఆర్థిక, సంస్థాగత సర్వే నిర్వహిస్తాం'అని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై పిటిషనర్ కోర్టుకు వెళ్లినట్లు జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. దీనిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

## పొత్తులేదు.. బీఎంసీ ఎన్నికల్లో మాది ఒంటరి పోరే



ముంబై: మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ) కూటమిగా జట్టుకట్టిన శివసేన(యూబీటీ), ఎన్సీపీ(ఎస్పీ), కాంగ్రెస్‌ల మధ్య లుకలుకలు నెమ్మదిగా బయటపడుతున్నాయి. వచ్చే ఏడాది జరగబోయే బృహణ్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్(బీఎంసీ) ఎన్నికల్లో ఎంవీఏ మిత్రులతో పొత్తు పెట్టుకోవడం కష్టమేనని శివసేన(యూబీటీ) నేత సంజయ్ రౌత్ అన్నారు. బీఎంసీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసే అవకాశం ఉందని ఆయన సూచనప్రాయంగా చెప్పారు. శనివారం ముంబైలో మీడియాతో రౌత్ మాట్లాడారు. దేశ వాణిజ్యరాజధాని ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌ను అవిభాజ్య శివసేన ఏకంగా పాతికేళ్లపాటు అప్రతిహతంగా ఏలింది. 1997 నుంచి 2022దాకా బీఎంసీపై శివసేన పట్టుకొనసాగిన విషయం విదితమే. "ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో కూటమిగా కాకుండా ఒంటరిగానే బరిలో దిగుదామని మా శివసేన కార్యకర్తలు పట్టుబడుతున్నారు. అందుకే వారితో ఈ అంశాన్ని చర్చించేందుకు పార్టీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే సమావేశం అవుతున్నారు"అని రౌత్ వెల్లడించారు. కూటమిలో విభేదాలున్నాయన్న వాదనను రౌత్ తోసిపుచ్చారు. "శివసేన రెండుగా చీలకముందుకూడా మేం గతంలో బీజేపీతో కలిసి ఉన్న సందర్భాల్లోనూ ఎన్నికల్లో మేం ఒంటరిగా పోటీచేశాంకదా. పుణె, పింప్రి-చింప్వాడ్, నాసిక్ పురపాలికల్లో ఎంవీఏ కూటమి ఉమ్మడిగానే పోటీచేస్తుంది "అని రౌత్ అన్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల మాదిరే అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్సీపీ, బీజేపీలతో శివసేన ఉమ్మడిగా మహాయుతి కూటమిగా బీఎంసీ ఎన్నికల్లో బరిలో దిగుతామని శివసేన చీఫ్ ఏక్‌నాథ్ షిండే స్పష్టం చేశారు. ని

## పాఠశాల సహా వేర్వేరు చోట్ల ఇజ్రాయిల్ దాడి.. 17 మంది మృతి



కైరో : గాజాపై ఇజ్రాయిల్ అమానుష దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా గాజాలోని మూసా బిన్ నుసైర్ పాఠశాలతో పాటు పలు చోట్ల ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడుల్లో 17 మంది పాలస్తీనియన్లు మరణించారు. ఆస్పత్రిని కూడా ఖాళీ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు పాలస్తీనా వైద్య సిబ్బంది తెలిపింది. గాజా నగరంలో నిరాశ్రయులైన కుటంబాలకు ఆశ్రయం కల్పిస్తున్న మూసాబిన్ నుసైర్ పాఠశాలపై జరిపిన దాడిలో చిన్నారులతో పాటు ఎనిమిది మంది మరణించారని పేర్కొంది. గాజాలోని ఓ కారుపై జరిపిన దాడిలో నలుగురు మరణించగా, గాజాకు దక్షిణాన రఫా, ఖాన్ యూనిస్‌లపై జరిపిన వేర్వేరు వైమానిక దాడుల్లో సుమారు ఐదుగురు మరణించారని తెలిపింది. ఉత్తర గాజాలోని జబాలియా శిబిరానికి సమీపంలో బీట్ లాహియా, బీట్ హనౌన్‌లలో అక్టోబర్ నుండి ఇజ్రాయిల్ సైన్యాన్ని మోహరించిన సంగతి తెలిసిందే. ఆస్పత్రిని ఖాళీ చేయాల్సిందిగా, రోగులను మరో ఆస్పత్రికి తరలించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు కమల్ అద్వాన్ హాస్పిటల్ డైరెక్టర్ హుస్సామ్ అబు సఫియా పేర్కొన్నారు. అంబులెన్స్‌లు అందుబాటులో లేనందున రోగులను తరలించడం అసాధ్యమని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో హమాస్ ఉగ్రవాదులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, తమ సైనికులపై దాడులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఇజ్రాయిల్ ఆర్మీ ఆరోపించింది.

# అడవుల రక్షణ బాధ్యత ఆదివాసీలదేనా?



దేశ వనరులను కాపాడాల్సిన బాధ్యత కేవలం ఆదివాసులదే కాదు, మిగతా వారిపై కూడా ఉంది. సహజ వనరులను కాపాడే క్రమంలో ఆదివాసీల జీవితాలు బలవుతున్నాయి. బీర్సాముండా, గుండాదర్, కుమ్రం భీం పోరాట ఫలితంగా రాజ్యాంగంలో ఆదివాసీలకు ప్రత్యేక రక్షణ కల్పిస్తూ 1/70, 1996 పేసా, 2006 అటవీ హక్కుల చట్టాలు రూపుదిద్దుకున్నాయి. ఆదివాసీల అభ్యున్నతే వీటి లక్ష్యం. కానీ, పాలకులు ఆ చట్టాలను అమలు చేయడం లేదు. కొద్ది నెలలుగా మధ్య భారతదేశంలో, ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్‌లో ఆదివాసీల మీద పెద్దఎత్తున అణచివేత కొనసాగుతున్నది. ఆదివాసీ గూడెంల సమీపంలో వందలాది పోలీసు క్యాంపులను ఏర్పాటు చేసి వారిని ఆందోళనకు గురిచేస్తున్నారు. మూలవాసీ బచావో మంచ్ నాయకుడు రఘు మాటల్లో ఈ దేశ వనరులను కాపాడేందుకు ఆదివాసులు చేస్తున్న పోరాటాన్ని మిగతా సమాజం పట్టించుకోవడం లేదు. ఇది ఆదివాసీలకు సంబంధించిన సమస్యగా అందరూ చూస్తున్నారు. 1980 నుంచి మావోయిస్టులు ఆదివాసీ సమాజంలోకి, దండకారణ్యంలోకి ప్రవేశించి అక్కడ జరిగే అమానుషం, ఫారెస్టు వాళ్ల దోపిడీలను అరికట్టడం కోసం కృషి చేశారు. కానీ, 1993లో ప్రత్యేక చట్టం వచ్చాక దండకారణ్యంలోని కోట్లాది విలువైన వనరులపై కార్పొరేట్లు, సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారుల కన్నుపడింది. వనరుల దోపిడీకి ఆదివాసుల భూములను ఆక్రమించేందుకు నాటి నుంచి నేటి వరకు వారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆదివాసీలకు మావోయిస్టులు మద్దతుగా ఉన్నందుకే 2005లో సల్వాజుడుం మారణ హోమాన్ని సృష్టించారు. ఐదేండ్లలో మూడు వేల గ్రామాలను దగ్ధం చేశారు. 450 మందిని అతి కిరాతకంగా హత్య చేశారు. ఆ క్రమంలోనే ఎర్రబోరు, డోర్నపాలు, కుంట ప్రాంతాల్లో సల్వాజుడుం బేస్ క్యాంప్‌లుగా మార్చి ఒక్కొక్క క్యాంపులో 50 వేలకు పైగా ఆదివాసీలను నిర్బంధించిన స్థితిని మనందరం చూశాం. చివరికి ప్రొఫెసర్ నందిని సుందర్ పోరాటం, జస్టిస్ సుదర్శన్ తీర్పు కారణంగా సల్వాజుడుం రద్దయిందేమో కానీ, దాని మరొక రూపం డీఆర్‌జీ నేటికీ వేటాడుతూనే ఉన్నది. ఆదివాసీల నిర్బంధంపై మాట్లాడినందుకు సునీత పొట్టం అనే ఆదివాసీ, మూలవాసీ బచావో మంచ్ నాయకురాలిని బలవంతంగా అరెస్టు చేశారు. అదేవిధంగా 2021 నుంచి సిలింగేర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సాయుధ బలగాల క్యాంపులకు వ్యతిరేకంగా మూలవాసీ బచావో మంచ్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. మరోవైపు ఆదివాసులందరూ మావోయిస్టులేననే దుర్మార్గమైన ప్రచారాన్ని ప్రభుత్వం చేస్తున్నది. ఈ మధ్య జరిగిన ఎన్‌కౌంటర్లు, ఆదివాసీల నిర్బంధంపై మాట్లాడుతున్న హక్కుల నేతలను సైతం పోలీసులు బెదిరిస్తున్నారు. ఆదివాసీల సమస్యల గురించి ఎవరూ మాట్లాడొద్దా? ఇదే విధంగా సోనిసూరీ అనే ఆదివాసీ హక్కుల కార్యకర్తను నిర్బంధించారు. చనిపోయిన భర్తను చూసేందుకు కూడా ఆమెకు అనుమతి ఇవ్వలేదు. తమ హక్కుల కోసం పోరాడుతున్న యువతను అణచివేస్తున్నారు. దీన్ని అందరూ ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో కగార్ మారణకాండ కొనసాగుతూనే ఉంది. ఆదివాసీల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ల దోపిడీకి సహకరిస్తున్నాయి. ప్రభుత్వాలే దళారీగా మారి పెట్టుబడిదారులకు సహజ వనరులను అప్పగించడం దారుణం. 2009లో మావోయిస్టు పార్టీ దేశానికి ప్రమాదకరమని అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రకటించారు. చెప్పినట్టే ఏకపక్ష దాడులకు దిగారు. సరిహద్దుల్లో ఉండాల్సిన సాయుధ బలగాలు మధ్యభారతంలోకి ప్రవేశించాయి. అదే ఇప్పుడు ఆపరేషన్ కగార్‌గా మారింది. ఇప్పుడు దంతెవాడ, బస్తర్ ప్రాంతాలతో పాటు బీజాపూర్ జిల్లా కూడా ఇనుప ఖనిజపు పుట్టినిల్లుగా మారింది. ఛత్తీస్‌గఢ్‌లోని ఇనుప ఖనిజ నిల్వలను వెలికితీసేందుకు ఒక స్టీల్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం 2005లో ఒప్పందం కుదుర్చుకున్నది. దానికి తోడు నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) ఈ ప్రాంతంలో ఇనుప ఖనిజ నిల్వలను వెలికితీసేందుకు పనిచేస్తున్నది. కంపెనీలతో జరిగిన ఒప్పందాల వల్లనే ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతున్నది. తద్వారా ప్రజలను చంపైనా సరే వనరులను అప్పగించాలనే స్థితికి ప్రభుత్వాలు చేరిపోయాయి. ఈ దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తున్నందున వాటిని అణచివేసేందుకు అనేక రకాల ఆపరేషన్లు జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఆదివాసీ ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతూ 2009లో ఆపరేషన్ గ్రీన్ హంట్, 2017లో ఆపరేషన్ సమాధాన్, నేడు ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీల హత్యాకాండ కొనసాగుతున్నది. వేలాది మంది ఆదివాసీలు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఈ ఏడాది జనవరి 1న బీజాపూర్ జిల్లా ముగ్దం గ్రామానికి చెందిన 6 నెలల సోడి మంగ్లీతో మొదలైన హత్యాకాండ 275కు చేరింది. తెలంగాణలోనూ సెప్టెంబర్ 5న రఘునాథపాలెంలో ఏడుగురిని హతమార్చారు. డిసెంబర్ 1న ఆరుగురికి విషం పెట్టి మరీ కాల్చిచంపారు. కనీసం ఆ మరణాలపై సత్యశోధన చేయడానికి కూడా ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడం లేదు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ నిషేధిత ప్రాంతంగా మారిపోయింది. హక్కుల సంఘాలకు అనుమతి ఇవ్వడం లేదు. ఎమర్జెన్సీ కాలంలోనూ ఇంతటి దారుణమైన పరిస్థితి లేదు. అందుకే ప్రజలు స్పందించాలని కురుసం శంకర్, రఘు లాంటి మేధావులు కోరుతున్నారు. ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ అణచివేతలు ఎన్నడికీ విజయవంతం కావు. తెలంగాణ ఉద్యమమే అందుకు నిదర్శనం. మావోయిస్టుల సాకుతో ఆదివాసీలను నిర్బంధిస్తే ఉద్యమాలు ఆగవు. ప్రజాస్వామిక పోరాటాలను నిషేధించిన ప్రభుత్వాలు ఎక్కువ కాలం మనుగడ సాగించవు. పాలించే నైతిక హక్కును పాలకులు కోల్పోతారు. ఈ నేపథ్యంలో ప్రజా ఉద్యమాల పట్ల ప్రభుత్వాలు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలి. మూలవాసీ బచావో మంచ్‌పై నిషేధం ఎత్తివేయాలి. మరీ ముఖ్యంగా ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని పౌరహక్కుల సంఘం డిమాండ్ చేస్తున్నది. ఆదివాసీలపై చేస్తున్న హత్యాకాండ పట్ల ప్రజల నుంచి మద్దతు దక్కని పక్షంలోనే ప్రభుత్వాలు అత్యంత దారుణంగా నరమేధాన్ని సృష్టిస్తాయి. ఈ విధానాన్ని మనమంతా ఖండించాలి. దేశ మూలవాసులైన ఆదివాసుల జీవించే హక్కును కాపాడుదాం. ఆపరేషన్ కగార్, ఆదివాసీ హననానికి వ్యతిరేకంగా గొంతెత్తుదాం.

# కేటీఆర్‌పై సర్కార్ కుట్రలు దేనికి?




'కొండను తవ్వి ఎలుకను పట్టుకున్న' చందంగా ఉన్నది రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ తీరు. 'ఫార్ములా-ఈ' కార్ రేస్‌లో అవినీతి జరిగిందంటూ ఏడాది నుంచి వెతికి వెతికి మరీ 'చెయ్యి' కాల్చుకున్నది. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులను ఏదో ఒక రకంగా జైలుకు పంపాలనే ఫ్రస్టేషన్‌తో ఉన్న ప్రభుత్వం 'అడవికి కట్టెలు మోసినట్టు' పసలేని అంశాన్ని భుజానికెత్తుకొని అభాసుపాలయ్యే చర్యలు చేపట్టింది. నిజానికి గడిచిన ఏడాది కాలాన్ని రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ సరిగ్గా ఉపయోగించుకొని ఉంటే, ఇటీవల ముగిసిన మహారాష్ట్ర ఎన్నికల్లోనే కాదు, జాతీయస్థాయిలో కాంగ్రెస్ అధిష్ఠానం చేస్తున్న 'మార్పు' నినాదం భవిష్యత్తుకు బాటలు చూపేది. కానీ, దుందుడుకుతనం, వెగటు మాటలు, అనవసర చర్యలతో చారిత్రక అవకాశాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేజేతులా పాడుచేసుకున్నది. ఫలితంగా ఏడాది కాలంలోనే ఎనలేని వ్యతిరేకతను మూటగట్టుకున్నది. ఇప్పుడు రాష్ట్ర నలుమూలలా కాంగ్రెస్, రేవంత్‌రెడ్డి పేరెత్తితేనే ప్రజలు రాయలేని భాషలో తిడుతున్నారు. రైతులు, యువకులు, మహిళలు, బలహీన వర్గాలు, దళితులు తదితర వర్గాల్లో సర్కార్‌పై సన్నగిల్లిన విశ్వాసానికి సంబంధించిన సమాచారం, ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారానో లేదా సర్వే సంస్థలు, మీడియా వర్గాల ద్వారానో ముఖ్యమంత్రి చెవిలో పడకుండా ఉండకపోవచ్చు. అలాంటప్పుడు ఏడాది నిండాకైనా నింపాదిగా ఆలోచించి, ప్రభుత్వానికి పరువు నష్టం కలిగించిన పాలనా చర్యలపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. కానీ, దురదృష్టవశాత్తు సీఎం రేవంత్‌రెడ్డితో సహా మొత్తం మంత్రిమండలి తాము పట్టిన కుందేలుకు మూడే కాళ్లన్నట్టు మొండిగా వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో అమలు జరిగిన పథకాలపై నిత్యం అవినీతి ఆరోపణలకే రేవంత్ రెడ్డి సర్కార్ కాలమంతా ఖర్చు పెడుతుండటం విడ్డూరం. ఇప్పటికే కాళేశ్వరం, విద్యుత్తు ఒప్పందాలపై కమిషన్‌ల విచారణ పేరిట వితండవాదన వినిపిస్తున్నది చాలదన్నట్టు తాజాగా 'ఫార్ములా-ఈ' రేస్‌ను ముందటేసుకున్నది. రాజకీయ ఆయుధంగా ఈ అంశాన్ని వాడేందుకు కాంగ్రెస్ సర్కార్ కాలుదువ్వుతుండటం మేకపోతు గాంభీర్యాన్ని గుర్తుచేస్తున్నది. అంతేకాదు, రాష్ట్రంలోని ప్రజలందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. లగచర్ల, గురుకులాలు తదితర అనేక సమస్యలపైనే కాకుండా, ఆరు గ్యారెంటీల అమలు కోసం కూడా కేటీఆర్ క్రియాశీలకంగా పోరాడుతుండటం, ప్రభుత్వానికి కంటగింపుగా మారిందనే సంగతి పలు సందర్భాల్లో ప్రభుత్వ పెద్దల మాటల వల్ల తేటతెల్లమైపోయింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత కంటగింపుగా మారినా, ప్రభుత్వ పెద్దలు మోపే నేరారోపణల్లో కనీస వాస్తవికత ఉండకపోతే, తెలంగాణ సమాజం ఎంత ఈసడించుకుంటుందో ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోతే ఎలా? ప్రభుత్వానికి లక్ష్యంగా మారిన కేటీఆర్‌పై మోపబడిన కేసులను పరిశీలిస్తే, రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత దారుణమైన ధోరణులను ప్రవేశపెడుతున్నదో అర్థమైపోతున్నది. అసలు ప్రభుత్వం 'ఫార్ములా-ఈ' రేస్ కేసు విచారణను అవినీతి నిరోధక శాఖకు అప్పగించడమే అవగాహన లోపానికి, కక్షపూరిత దృక్పథానికి అద్దం పడుతున్నది. ఈ మొత్తం 'ఫార్ములా-ఈ' రేస్ వ్యవహారంలో కేటీఆర్ గాని, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ గాని వ్యక్తిగత ప్రయోజనాలకు నయా పైసా వాడుకోలేదనే సత్యం విజ్ఞులెవరికైనా తేలికగానే అర్థమవుతుంది. 'ఫార్ములా-ఈ' కార్ రేసింగ్ నిర్వహణ వెనుక నాటి ప్రభుత్వ ఉద్దేశంలో, రాష్ట్ర ప్రయోజనాలు, ప్రతిష్ఠతో ముడిపడిన లక్ష్యాలు తప్ప ఇతర ఏ విధమైన అవినీతి ఆలోచనలకు ఆస్కారమే లేదు. వివిధ వర్గాలపై అక్రమ కేసుల నమోదులో రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే అరుదైన రికార్డును నమోదు చేసుకున్నది. చివరికి ప్రధాన విపక్ష పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌పై కూడా అన్యాయమైన కేసులు పెట్టే దుస్సాహసానికి ఒడిగడుతుంటే, ప్రజలకు పూర్తి సత్యాలు తెలియాల్సిన అవసరం ఉన్నది. కానీ, కుట్రదారుడికి సత్యాలను ఎదుర్కొనే ధైర్యం ఎక్కడుంటుంది? అందుకే శాసనసభలో అధికార పార్టీ దాడులతో దిగజారి వ్యవహరించింది. పవిత్రమైన చట్టసభలో షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ ఏకంగా బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులకు చెప్పులు చూపించడం కాంగ్రెస్ పార్టీ రౌడీయిజానికి నిలువెత్తు నిదర్శనం. నిర్వహణ ఉద్దేశంలో పారదర్శక దృష్టి కోణం ఉండబట్టే మొదటి దఫా రేస్ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం రూ.30 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి, 'గ్రీన్ కో' అనే ప్రైవేట్ పెట్టుబడిదారీ సంస్థను ఒప్పించి, వారితో రూ.110 కోట్ల ఖర్చు పెట్టించింది. ప్రభుత్వం అతి తక్కువ ఆర్థిక భారంతో అంతర్జాతీయ స్థాయి 'ఫార్ములా-ఈ' రేస్ మొదటి థఫా ఈవెంట్‌ను, నాటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా సమర్థవంతంగా, అత్యద్భుతంగా నిర్వహించింది. దానివల్ల ప్రత్యక్ష, పరోక్ష మార్గాల ద్వారా రాష్ట్రానికి దాదాపు రూ.700 కోట్ల లాభం చేకూరిందని ప్రఖ్యాత నీల్సన్ సర్వే సంస్థ అధ్యయనంలో వెల్లడైంది. ఆర్థిక ప్రయోజనమే కాదు, విపణి హృదయంలో మన హైదరాబాద్ నగరం కొత్త ప్రఖ్యాతిని పొందింది. దీంట్లో అవినీతి ఎక్కడుంది? దీనిపై విచారణాధికారం ఏసీబీకి ఎక్కడిది? నిజానికి రేస్ నిర్వహణ బాధ్యత మొత్తం బీఆర్ఎస్ ప్రభుత్వమే తీసుకోవాల్సిన పరిస్థితి, తర్వాతి ఏడాది రేస్ నిర్వహణ భాగస్వామ్యం నుంచి ప్రభుత్వం కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే 'గ్రీన్ కో' అనే ప్రైవేట్ సంస్థ చేతులెత్తేయడం ద్వారానే ఏర్పడింది. అయితే, ప్రైవేట్ సంస్థ ఒప్పంద ఉల్లంఘన చేసినట్టు, అంతర్జాతీయ సంస్థ విషయంలో బాధ్యతాయుతంగా నడుచుకునే రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించలేదు కదా! పదేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దేశానికి తలమానికంగా నిలబెట్టే పాలనా విధానాలు అమలుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ఈ కార్ రేస్ వ్యవహారంలో వెనకడుగు వేసి, రేవంత్‌రెడ్డి సర్కార్ మాదిరిగా రాష్ట్రానికి పరువునష్టం కలిగించలేదు కదా? అందుకే గ్రీన్ కో తప్పుకున్నా, నాటి సర్కారే అన్నీ తానై రెండో దఫా రేస్‌ను మరింత ఘనంగా నిర్వహించే లక్ష్యంతో నిర్ణయాలు తీసుకున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వెనుక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ చెడిపోరాదనే సదుద్దేశం ఉందేకానీ, మరో సంకుచిత ఆలోచన ఎక్కడుంది? వాస్తవానికి గత ప్రభుత్వం అద్వితీయంగా నిర్వహించిన 'ఫార్ములా-ఈ' రేస్‌ను కొనసాగిస్తే, మళ్లీ కేటీఆర్ పేరు ఎక్కడ వినపడుతుందోనని జడిసి, కుట్రపూరితంగా ఎఫ్ఈవోతో జరిగిన ఒప్పందాన్ని ఉల్లంఘించింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. దాన్ని దాచి కేటీఆర్‌పై అవినీతి నిరోధక చట్టం-1988 సెక్షన్ 13(1), (ఏ) సెక్షన్13 (2) కింద అభియోగాలు మోపడం రేవంత్‌రెడ్డి సర్కార్ అరాచకానికి నిదర్శనం. పైగా అల్పబుద్ధితో రెండో దఫా 'ఫార్ములా-ఈ' రేస్‌కు మోకాలొడ్డిన హస్తం ప్రభుత్వమే, తెలంగాణకు పేరు తెచ్చిన కేటీఆర్‌పై ఐపీసీ సెక్షన్ 409, 120 బీ లాంటి కేసులు పెట్టడం రేవంత్ రెడ్డిలోని అమానవీయతను తేటతెల్లం చేస్తున్నది. ఈ సత్యాలను శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజల ముందుంచాలనే బీఆర్ఎస్ పార్టీ 'ఫార్ములా-ఈ' రేస్ అంశాన్ని శుక్రవారం నాడు సభలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేసింది. వివిధ వర్గాలపై అక్రమ కేసుల నమోదులో రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే అరుదైన రికార్డును నమోదు చేసుకున్నది. చివరికి ప్రధాన విపక్ష పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌పై కూడా అన్యాయమైన కేసులు పెట్టే దుస్సాహసానికి ఒడిగడుతుంటే, ప్రజలకు పూర్తి సత్యాలు తెలియాల్సిన అవసరం ఉన్నది. కానీ, కుట్రదారుడికి సత్యాలను ఎదుర్కొనే ధైర్యం ఎక్కడుంటుంది? అందుకే శాసనసభలో అధికార పార్టీ దాడులతో దిగజారి వ్యవహరించింది. పవిత్రమైన చట్టసభలో షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ ఏకంగా బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులకు చెప్పులు చూపించడం కాంగ్రెస్ పార్టీ రౌడీయిజానికి నిలువెత్తు నిదర్శనం. అయితే, ఇంకా దిగ్భ్రాంతికి గురిచేసే అంశమేమిటంటే, సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌లు అధికార పార్టీకి వంతపాడి, ప్రజా వ్యతిరేక సర్కార్‌ను ఆకాశానికి ఎత్తడం. ఎంఐఎం ఎప్పుడు ఎలా వ్యవహరిస్తుందో సామాన్యులకూ అంచనా ఉన్నది. అయితే కమ్యూనిస్టు పార్టీ ఏకైక ఎమ్మెల్యే కూనంనేని శైలే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తున్నది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా బాకాలూదనంతగా, రేవంత్‌రెడ్డి సర్కార్‌ను ఆకాశానికెత్తడం శాసనసభ సమావేశాలు చూస్తున్నవారందరికీ అసభ్యంగా అనిపించకమానదు. ఏదేమైనా పదేండ్లలో హైదరాబాద్ వైభవానికి, ఐటీ ఎదుగుదలకు, నగర పాలికల నడవడికకు నూతన చైతన్యాన్ని కల్పించి, ప్రగతిపథంలో నడిపించిన కేటీఆర్ గురించి రాష్ట్రంలోని వారికే కాదు, దేశంలోని బుద్ధి జీవులందరికీ తెలిసిందే. పని రాముడి ప్రతిష్ఠకు కళంకం తేవాలనే సర్కార్ కుట్రలు ఎప్పటిలాగే ఇప్పుడు కూడా పటాపంచలవ్వడం పక్కా.

# బంధం బలోపేతం



కువైట్ సిటీ: రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం గల్ఫ్ దేశమైన కువైట్‌కు చేరుకున్నారు. కువైట్ రాజు షేక్ మెషల్ అల్-అహ్మద్ అల్-జబేర్ అల్-సబా ఆహ్వానం మేరకు ఆయన కువైట్‌లో అడుగుపెట్టారు. భారతదేశ ప్రధానమంత్రి కువైట్‌లో పర్యటిస్తుండడం గత 43 ఏళ్లలో ఇదే మొదటిసారి కావడం విశేషం. రాజధాని కువైట్ సిటీలోని ఎయిర్‌పోర్టులో నరేంద్ర మోదీకి కువై ట్ ఉప ప్రధానమంత్రి షేక్ ఫహద్ యూసుఫ్ సౌద్ అల్-సబాతోపాటు పలువురు మంత్రు లు, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికా రు. రెండు రోజుల పర్యటనలో మోదీ కువైట్ పాలకులతో భేటీ కానున్నారు. వివిధ కీలక రంగాల్లో భారత్-కువైట్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యంగా చర్చలు జరుపనున్నారు. అలాగే పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకొనే అవకాశం ఉంది. కువైట్‌కు చేరుకున్న తర్వాత మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. తన పర్యటన రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలోపేతం కావడానికి దోహదపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వేర్వేరు రంగాల్లో భారత్, కువైట్ పరస్పరం స హకరించుకుంటూ కలిసికట్టుగా ముందడుగు వేయాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. కు వైట్ నాయకులను కలుసుకోవడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని వెల్లడించారు. మో దీ ఆదివారం ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొంటారు. ఇదిలా ఉండగా, 1981లో అప్పటి భారత ప్రధా ని ఇందిరా గాంధీ కువైట్‌లో పర్యటించారు. ఆ తర్వాత కువైట్‌లో అడుగుపెట్టిన మొదటి ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డుకెక్కారు. ప్రపంచ నైపుణ్య రాజధానిగా ఎదిగే సత్తా భారత్‌కు ఉందని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. ఆయన శనివారం కువైట్ సిటీలో 'హలా మోదీ' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కువైట్‌లో నివసిస్తున్న భారతీయులు హాజరయ్యారు. వారిని ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ప్రపంచ ప్రగతిలో మన భారతీయులు గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రతిఏటా వందలాది మంది భారతీయులు కువైట్‌కు వస్తున్నారని, ఇక్కడ భారతీయతను చాటిచెబుతున్నారని పేర్కొన్నారు. కువైట్ అనే చిత్రానికి భారతీయ నైపుణ్యాలు అనే రంగులద్దుతున్నారని వివరించారు. భారతీయ ప్రతిభ, సాంకేతికతను కువైట్ సంప్రదాయంతో మేళవిస్తున్నారని చెప్పారు. కువైట్ దేశం మినీ-హిందుస్తాన్‌గా పేరుగాంచిందని గుర్తుచేశారు.

## నవోదయాల ఏర్పాటుకు స్థలాలు ఇవ్వాలని
# సీఎంను కోరిన ఎంపీ అరవింద్..!



**హైదరాబాద్, :** ఇటీవల కేంద్ర కేబినెట్ జగిత్యాల మరియు నిజామాబాద్ జిల్లాలో నవోదయల ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆదివారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో నవోదయల ఏర్పాటుకు ఒక్కోచోట సుమారు 20 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల్లో పలు ప్రతిపాదిత స్థలాలను ఎంపీ, సీఎంకు వివరించారు. అలాగే నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులను ఎంపీ అర్వింద్ వివరిస్తూ, మాధవ్ నగర్ ఆర్ఓబి 50-50 పద్ధతిలో మంజూరు చేయబడిందని, అడివి మామిడిపల్లి ఆర్ఓబి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైనప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను మళ్ళించిందన్నారు. కాంట్రాక్టర్లు సకాలంలో బిల్లులు అందక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, దీనివల్ల పనుల్లో కొంత జాప్యం జరుగుతుందన్నారు. ఇవేగాకుండా ఇతర ఆర్వోబీల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉందని, కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేసి , పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని కోరారు ఎంపీ అరవింద్.

## ఆరునెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తుంది



**అమరావతి,:** విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారు సీఎం చంద్రబాబు అని మాజీ మంత్రి జోగి రమేష్ అన్నారు. చార్జీల భారంపై ప్రజలకు అండగా నిలిచేందుకు వైసీపీ పోరాటం చేస్తుంది. ప్రజలపై 15,485 కోట్ల భారం మోపింది. ఆరునెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తుంది. ఇప్పటికే రైతులకు అండగా ఉండి పోరాటాలు చేశాం. ఆరునెలల్లో సూపర్ సిక్స్ ఇస్తాడనుకుంటే ఎటు పోయిందో తెలియదు. వైసీపీ 5 కోట్ల మంది ప్రజల పక్షాన పోరాటాలకు సిద్ధం ఉంది. ఆరునెలల కాలంలో జగనన్న ఉంటే ఎంత మేలుజరిగేదో అంటూ ప్రజలు బాధ పడుతున్నారు. దివంగత నేత వైఎస్ఆర్ ఆనాడు పెంచిన కరెంటు చార్జీల మీద పోరాటం చేస్తే.. చంద్రబాబు కాల్పుల్లో పలువురు మరణించిన విషయం అందరికి గుర్తుంది అని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు కాదు.. బాధుడు బాబుగా మారారు. చంద్రబాబు మోసాలు ఇకనైనా అందరూ గమనించాలి అని మాజీ మంత్రి పేర్కొన్నారు.

## మహిళల ఎదుగుదల రాష్ట్రానికి, దేశానికీ ఎంతో అవసరం



**అమరావతి,:** నాలుగు రోజుల కుప్పం పర్యాటన లో భాగంగా రామకుప్పం మండలం చెల్దిగానిపల్లి వద్ద మహిళలతో ముఖముకి కార్యక్రమం లో పాల్గొన్నారు నారా భువనేశ్వరి. మహిళల ఎదుగుదల రాష్ట్రానికి, దేశానికీ ఎంతో అవసరం. మహిళలు ఎప్పుడు ఉన్నత స్థితికి చేరుకుంటారో అప్పుడే అన్నివిధాలా సమాజం అభివృద్ధి చెందుతుందని గట్టిగ నమ్మే వ్యక్తి చంద్రబాబు. గతంలో డ్వాక్రా పొదుపు సంఘాలను ఏర్పాటు చేస్తాం అని ప్రకటించినపుడు చాలా మంది ఎగతాళి చేసారు. మహిళలకు ఇవన్నీ అవసరమా అని ప్రశ్నించారు. కానీ ఇప్పుడు అదే మహిళా సంఘాలు దేశంలోనే ఎక్కడ లేనివిధంగా వృద్ధి సాధిస్తున్నాయి. కుప్పం ప్రజలకోసం చేసిన కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయి. రైతులకోసం దేశంలోనే మొట్టమొదటి సరిగా కుప్పంలో ఇజ్రాయిల్ తరహా వ్యవసయాన్ని పరిచయం చెయ్యడమే కాకుండా వ్యవసయంలో పెద్ద విప్లవమే తెచ్చారు. గత పాలకులు రాష్ట్రాన్ని వందేళ్ల వెనక్కి తీసుకెళ్లారని మళ్ళీ రాష్ట్రాన్ని అభివృద్ధి లోకి తెచ్చేందుకు చంద్రబాబు చాలా శ్రమిస్తున్నారు అని నారా భువనేశ్వరి పేర్కొన్నారు.

## ఢిల్లీ స్కూళ్లకు బాంబు బెదిరింపులు..
## పోలీసుల అదుపులో నిందితులు.. ఎవరంటే?



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వరుస బాంబు బెదిరింపులు తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. గత శుక్రవారం ఢిల్లీలోని పలు స్కూళ్లకి బాంబు బెదిరింపులు వచ్చాయి. అయితే ఈ బెదిరింపు మెయిల్స్ చేసింది విద్యార్థులేనని పోలీసులు నిర్ధారించారు. సాధారణంగా స్కూల్స్, కాలేజీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తుంటారు. ఇందు కోసం విద్యార్థులు రేయింబవళ్లు శ్రమిస్తుంటారు. కానీ వారిలో కొంత మంది విద్యార్థులు పరీక్షల ముందు రోజు బుక్ తీసి మమ అనిపిస్తుంటారు. సరిగ్గా చదవక.. స్కూల్‌కో,లేదంటే కాలేజీకి వెళ్లి పరీక్ష రాయాల్సి వస్తుందనే భయంతో ఆరోగ్యం సరిగా లేదని, ఊరెళుతున్నామని ఇలా రకరకాల కారణాలు చెప్పి తప్పించుకుంటుంటారు. ఇదిగో ఢిల్లీలోని రోహిణి జిల్లాకు చెందిన స్కూల్ విద్యార్థులు కూడా అంతే. పరీక్ష రాయాల్సి వస్తుందని స్కూల్‌లో బాంబు తామే పెట్టామని బెదిరించినట్లు ఢిల్లీ స్పెషల్ పోలీసులు గుర్తించారు. తాజాగా రోహిణి జిల్లాలో రెండు స్కూల్స్‌కు బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ వచ్చాయి. సమాచారం అందుకున్న పోలీసులు బెదిరింపు ఈ-మెయిల్స్ విచారణ చేపట్టారు. తమ విచారణలో 'ఒకే పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రెండు వేర్వేరు పాఠశాలలకు ఇ-మెయిల్స్ పంపినట్లు తేలింది'అని ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. విద్యార్థులిద్దరూ స్కూల్‌లో పరీక్ష రాయాల్సి వస్తుందని బెయిరింపు ఇ - మెయిల్స్ పంపినట్లు వెల్లడించారు. విద్యార్థులు కావడంతో, వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వదిలిపెట్టారు.

## 'ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించం'




నిజామాబాద్: చిత్ర పరిశ్రమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపణలు చేయడం తగదన్నారు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్. మద్రాస్ నుంచి చిత్ర పరిశ్రమను తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని, పద్మాలయ, రామానాయుడు స్టూడియలకు కాంగ్రెస్ ప్రభుత్వం భూములు ఇచ్చి చిత్ర పరిశ్రమను ప్రోత్సహించిందన్నారు. తమకు ఎవరిపైనా ద్వేషం లేదని, ప్రభుత్వానికి అంతా సమానమన్నారు మహేష్‌కుమార్‌గౌడ్.తొక్కిసలాటలో ఓ మహిళ చనిపోయి, ఆమె కొడుకు చావుబతుకల మధ్య ఉంటే దానిపై బీజేపీ, బీఆర్ఎస్‌లు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడితే లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు.ఫార్ములా ఈ-రేస్‌లో అడ్డంగా దొరికిన కేటీఆర్ మొన్నటివరకూ జైలకు వెళ్లేందుకు సిద్ధమన్నారని, ఇప్పుడు కోర్టును ఆశ్రయించారని ఎద్దేవా చేశారు.

# దడ పుట్టిస్తున్న సైబర్ మోసాలు



నాణేనికి బొమ్మా బొరుసూ ఉన్నట్లుగానే సమాజంలో మంచీ చెడూ కూడా పక్కపక్కనే ఉంటాయి. ఏది మంచో, ఏది చెడో గుర్తించి మసలుకోవడంపైనే మన తెలివితేటలు ఆధారపడి ఉంటాయి. నానాటికీ కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతిక పరిజ్ఞానమూ ఇంతే. దీంతో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో, అన్ని దుష్ప్రయోజనాలూ ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా పెచ్చుమీరుతున్న సైబర్ నేరాలకు ఈ సాంకేతిక పరిజ్ఞానమే ఆధారభూతమవుతోంది. కొత్తరకం పరిజ్ఞానాన్ని ఇట్టే అందిపుచ్చుకుని అవకాశాలు వెతుక్కోవడంలో భారతీయులు ముందుంటారు. మూడు దశాబ్దాల క్రితం సమాచార సాంకేతిక పరిజ్ఞానం కొత్తగా వెలుగుచూసినప్పుడు సంబంధిత కోర్సులను అందరికంటే ముందుగా అభ్యసించి అవకాశాలను వెతుక్కుంటూ పాశ్చాత్య దేశాల్లో పాగా వేసినవారిలో అగ్రగణ్యులు మనవాళ్లే. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల్లో ఐటి రంగంలో భారతీయులు అగ్రస్థానాల్లో ఉండటానికి కారణం వారి ముందుచూపే. అయితే ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆసరా చేసుకుని మోసాలు చేయడంలోనూ మనవాళ్లు ఆరితేరిపోయారనేదే విచారించదగిన అంశం. లింక్ పంపించి దాన్ని క్లిక్ చేస్తే కోట్ల రూపాయలు వచ్చి ఒళ్లో వాలతాయని నమ్మించి మోసం చేయడం, పిన్ నంబర్ చెబితే వెంటనే ఖాతాలో లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తామంటూ బురిడీ కొట్టించడం పాత పద్ధతి. అమాయక జనాన్ని మోసం చేస్తే వచ్చే లాభం అంతంతమాత్రంగానే ఉంటుంది కాబట్టి, బాగా చదువుకున్నవారినే టార్గెట్ చేసుకుని, వలలోకి లాగి కోట్ల రూపాయలు కాజేస్తున్న సైబర్ నేరగాళ్ల బెడద ఇప్పుడు ఎక్కువైపోయింది. ఇటీవల భాగ్యనగరానికి చెందిన ఓ డాక్టర్‌ను ట్రేడింగ్ బిజినెస్ పేరిట సైబర్ నేరగాళ్లు బుట్టలో వేసుకుని, 34 విడతలుగా పదకొండు కోట్లకు పైనే తమ ఖాతాల్లోకి బదిలీ చేయించుకున్నారు. మరో సంఘటనలో ఓ వితంతు మహిళని ట్రాయ్ అధికారులమంటూ బెదిరించి ఐదున్నర కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. ఈ రెండు సంఘటనల్లోనూ బాధితులు, మోసగాళ్లు భారతీయులే కావడం, పైగా విద్యాధికులే కావడం విశేషం. తాజాగా డిజిటల్ అరెస్టు పేరిట బెదిరింపులు ఎక్కువయ్యాయి. సైబర్ నేరగాళు తమను తాము పోలీసులమనో, కోర్టు అధికారులమనో పరిచయం చేసుకుని నకిలీ అరెస్టు వారెంట్లు లేదా సమన్లు పంపించి బెదిరిస్తారు. ఆన్‌లైన్‌లో జరిమానా చెల్లిస్తే గండం గట్టెక్కవచ్చని నమ్మబలుకుతారు. ఈ తరహా డిజిటల్ అరెస్టులపై అవగాహన లేకపోవడంతో బాధితులు నిజమేనని నమ్మి మోసపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ సైబర్ నేరగాళ్ల ఆగడాలు రానురాను పెచ్చుమీరుతున్నాయి. ఇటీవల ఒడిశాకు చెందిన ఓ రిటైర్డ్ డాక్టర్‌ను బురిడీ కొట్టించి కోటి రూపాయలు కాజేసిన నిందితుడు నిజామాబాద్‌లో పట్టుబడ్డాడు. మరో సంఘటనలో సైబర్ ముఠాలకు ఇతరుల వ్యక్తిగత సమాచారాన్ని చేరవేసి, పరోక్షంగా సైబర్ నేరాలకు సహకరిస్తున్న ఓ యువకుడిని నిర్మల్‌లో పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణలో సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపడంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో అవిశ్రాంతంగా కృషి సలుపుతోంది. గత నెలలో రాష్ట్రంలో పలు నేరాలతో సంబంధం ఉన్న 48 మందిని అరెస్టు చేసి, కటకటాల వెనక్కు నెట్టారు. ఉద్యోగాలపేరిట ఇక్కడి యువతకు గాలం వేసి, కంబోడియాకు తరలించి వారి చేత సైబర్ నేరాలు చేయిస్తున్న ముఠాలోని కీలక వ్యక్తిని అరెస్టు చేయడం ఇటీవల తెలంగాణ సైబర్ పోలీసులు సాధించిన ఘనవిజయాల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ఇటీవల 'మన్ కీ బాత్' లో ప్రధాని ఆందోళన వెలిబుచ్చడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. బాధితులు సకాలంలో పోలీసులకు సమాచారం చేరవేయడంలో జాప్యం చేయడం, నేరగాళ్ల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడంలో బ్యాంకు అధికారుల ఉదాసీన వైఖరి కూడా మోసగాళ్లకు వరంగా మారుతున్నాయి. ఈ విషయంలో పోలీసులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేస్తే తప్ప నేరాలకు ముకుతాడు పడే అవకాశం లేదు. సైబర్ నేరాలపై ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు పోలీసులు శ్రమిస్తున్నా ఫలితం అంతగా కానరావడం లేదు. ఈ విషయంలో పోలీసులతోపాటు బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థలు కూడా నడుం బిగించవలసిన అవసరం ఉంది. సైబర్ మోసాలపై హైస్కూలు స్థాయి నుంచి కోర్సులు ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వాలు పరిశీలించాలి. ప్రతి పోలీస్ స్టేషన్లోనూ సైబర్ సెల్ ఏర్పాటు చేసి, నిపుణులను నియమించడం వల్ల సాధ్యమైనంత వరకూ నేరాల వ్యాప్తిని నిరోధించవచ్చు.

# అమెరికా 'ఘనత' ఆసియాకు ఘాతం




పచ్చి మతవాద పెట్టుబడిదారుల సామ్రాజ్యవాద పిచ్చి కుదరదు. వాళ్ళే వాణిజ్యవేత్తలైతే తమ కోసం, తమ తాబేదారుల కోసం వారి దోపిడీకి హద్దుండదు. అందుకు మిత్ర అమిత్ర దేశాలను కట్టడి చేస్తారు. స్వదేశ ప్రజల ఇక్కట్లనూ లెక్క చేయరు. పాత ఘనతను తిరిగి తెస్తామని మాయమాటలు చెప్తారు. నేటి అంతర్జాతీయ సమాజంలో ఈ గుణగణాల కలహ చక్రవర్తి డొనాల్డ్ ట్రంప్. అధ్యక్షునిగా ఎన్నికైన ట్రంప్ 25 నవంబర్ 2024 న సోషల్ మీడియాలో తన ఎన్నిక వాగ్దానాలను పునరుద్ఘాటించారు. కుర్చీనెక్కిన తొలి రోజే మెక్సికో, కెనడా, చైనాల నుండి వచ్చే వస్తువులపై భారీగా పన్నులు పెంచుతానన్నారు. దిగుమతులపై కొత్త సుంకాల విధింపుకు, ఆసియాలో అతిపెద్ద వ్యాపార భాగస్వాములతో సంబంధాన్ని మార్చుకుంటానని, అది వారి ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావాలను కలిగించగలదని ట్రంప్ ఎన్నికల ప్రచారంలో ప్రతిజ్ఞ చేశాడు. రాబోయే పరిణామాలు అనిశ్చితం. అయినా తమ ఆర్థికాభివృద్ధికి అమెరికాకు అమ్మకాలపై ఆధారపడే ఆసియా దేశాలను దిగుమతి వస్తువులపై పెంచే పన్నులు దెబ్బతీస్తాయి. 2023లో అమెరికాకు అతి పెద్ద పది ఎగుమతి ఆసియా దేశాలు: 1. చైనా మొత్తం ఎగుమతులు 3.38 లక్షల కోట్ల డాలర్లు. అందులో అమెరికాకు 50,120 కోట్ల డాలర్లతో 14.8% 2. జపాన్ ఎగుమతులు 717,90 కోట్ల డాలర్లు. అమెరికాకు 14,510 కోట్ల డాలర్లతో 20.2% 3. దక్షిణ కొరియా ఎగుమతులు 63,220 కోట్ల డాలర్లు. అమెరికాకు 11,630 కోట్ల డాలర్లతో 18.4% 4. వియత్నాం ఎగుమతులు 35,470 కోట్ల డాలర్లు. అమెరికాకు 9,700 కోట్ల డాలర్లతో 27.4% 5. తైవాన్ ఎగుమతులు 43,240 కోట్ల డాలర్లు. అమెరికాకు 7,620 కోట్ల డాలర్లతో 17.6% 6. థాయిలాండ్ ఎగుమతులు 28,510 కోట్ల డాలర్లు. అమెరికాకు 4,850 కోట్ల డాలర్లతో 17% 7. మలేసియా ఎగుమతులు 31,260 కోట్ల డాలర్లు. అమెరికాకు 3,550 కోట్ల డాలర్లతో 11.3% 8. సింగపూర్ ఎగుమతులు 47,530 కోట్ల డాలర్లు. అమెరికాకు 4,490 కోట్ల డాలర్లతో 9.5% 9. ఇండియా ఎగుమతులు 43,140 కోట్ల డాలర్లు. అమెరికాకు 7,580 కోట్ల డాలర్లతో 17.6% 10. ఇండోనేసియా ఎగుమతులు 25,880 కోట్ల డాలర్లు. అమెరికాకు 2,320 కోట్ల డాలర్లతో 9%. చైనా వస్తువులపై ట్రంప్ విధించబోయే అధిక సుంకాలతో పరిశ్రమలు చైనా నుండి ప్రక్క దేశాలకు మారే అవకాశం ఉంది. దీంతో ఇతర ఆగ్నేయాసియా దేశాలకు లాభం చేకూరగలదు. ట్రంప్ పన్నులను నివారించడానికి కొన్ని దేశాలు తమ ఉత్పత్తిని బాగా తగ్గించవచ్చు. చైనా, కంబోడియా, వియత్నాం, మెక్సికో, బ్రెజిల్ ఇలా తగ్గించనున్నట్లు ప్రకటించాయి. లేదా ప్రోత్సాహకాలను కల్పించే ఇతర దేశాలకు తమ పరిశ్రమలను తరలించవచ్చు. అమెరికా 2023లో, చైనా, వియత్నాం, థాయ్‌లాండ్, ఇండియా, జపాన్‌ల నుండి ఎగుమతులలో ప్రథమ స్థానంలో, దక్షిణ కొరియా, ఇండోనేసియాల నుండి రెండవ స్థానంలో, మలేసియా, సింగపూర్‌లతో మూడవ స్థానంలో ఉంది. అత్యధికంగా మెక్సికో నుండి తర్వాత ఎక్కువగా చైనా, కెనడాల నుండి దిగుమతి చేసుకుంది. అమెరికా వస్తువులను పొందే మొదటి 10 దేశాలలో 6 ఆసియా దేశాలు. అమెరికా దిగుమతుల్లో వాటి శాతం 32. అనేక ఆసియా దేశాలతో అమెరికా వాణిజ్య లోటులో ఉన్నందున వస్తు సరఫరా పరస్పరం కాదు. అంటే అమెరికా ఆ దేశాలకు ఎగుమతి చేసే దానికంటే ఎక్కువ దిగుమతి చేసుకుంటుంది. 2024 మొదటి 9 నెలల్లో అమెరికా పెద్ద వాణిజ్య లోటు చైనాతో, తర్వాత మెక్సికో, వియత్నాంలతో ఉంది. వియత్నాంతో 9,060 కోట్ల డాలర్ల లోటు ఉంది. జపాన్, దక్షిణ కొరియాలతో వాణిజ్య లోటు మొదటి 10 స్థానాల్లో ఉంది. గత ఏడాది కాలంలో చైనా వస్తువుల దిగుమతి తగ్గించడంతో చైనాతో వాణిజ్య లోటు తగ్గింది. థాయ్‌లాండ్ వంటి దేశాలతో లోటు పెరుగుతోంది. వాణిజ్య లోటును తగ్గించడానికి దిగుమతులపై సుంకాలను పెంచాలనుకుంటున్నట్లు ట్రంప్ చెప్పారు. అయితే అతని పన్నుల పెంపును అమెరికన్లు చెల్లించవలసివస్తుందని ఆర్థికవేత్తలు హెచ్చరించారు. పెరిగిన దిగుమతుల ఖర్చులను కంపెనీలు వినియోగదారులకు బదిలీ చేయడం వల్ల స్వదేశంలో ధరలు పెరుగుతాయి. దిగుమతి పన్నుల ఖర్చులను వినియోగదారునిపై వేస్తామని ఆటోజోన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఫిలిప్ డేనియెల్ తెలిపారు. ఇప్పటికే అమెరికాలో ద్రవ్యోల్బణం పెరిగింది. ట్రంప్ వలస జీవులపై కక్ష సాధింపునకు దిగనున్నారు. అమెరికా రాజకీయాలలో తలదూర్చకుండా, పాలన, విదేశీ విధానాలను ప్రశ్నించకుండా రెండు మూడు ఉద్యోగాలతో వెట్టిచాకిరి చేస్తూ, పొదుపు జీవితాలతో అటు అమెరికా, ఇటు స్వదేశీ ఆర్థిక వ్యవస్థల బలోపేతానికి పాటు పడుతున్నవారు వలసజీవులు. ఆయన అర్థంలేని పంతాలకుపోతే అమెరికాకే నష్టం. సొంత ప్రజల కష్టాలూ పెరుగుతాయి. ఇప్పుడు ఆయన అమెరికా అధ్యక్షతను ఆహ్వానించిన విదేశీ పాలకులే రేపు ట్రంప్‌ను వ్యతిరేకించ గలరు.

# జమిలిపై కమలనాథుల వ్యూహం



జమిలి ఎన్నికలపై తన లక్ష్యసాధన దిశగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ తొలి అడుగు వేసింది. 'ఒకే దేశం- ఒకే ఎన్నిక'కు సంబంధించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు అనుమతి సాధించడం ద్వారా చట్టపరమైన ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఇది బిజెపి పదేళ్ల కల. గత రెండు దఫాలు పూర్తి మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కమలనాథులు ఈసారి మెజారిటీ మార్కును దాటలేక, భాగస్వామ్యపక్షాల మద్దతుతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చింది. అయినా జమిలి ఎన్నికలపై దూకుడును తగ్గించకపోవడం ఆశ్చర్యకరం. బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే విషయమై లోక్‌సభలో వాడివేడి చర్చ జరిగింది. జమిలి ఎన్నికల అమలు కోసం ఉద్దేశించిన బిల్లులు రాజ్యాంగ మౌలిక స్వభావంపై దాడి చేస్తున్నాయంటూ విపక్షాలు విరుచుకుపడగా, అబ్బే అలాంటిదేమీ లేదంటూ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ నమ్మబలికారు. జమిలి ఎన్నికల వల్ల రాజ్యాంగ మూల స్వరూపానికి గానీ, సమాఖ్య వ్యవస్థకు గానీ భంగం వాటిల్లదన్నారు. ఈ క్రమంలో విపక్ష సభ్యులు లేవనెత్తిన సందేహాలను ఆయన నివృత్తి చేస్తే బాగుండేది కానీ, కీలకమైన ప్రశ్నలకు సమాధానం దాటవేయడాన్ని బట్టి, బిల్లును ఎలాగైనా గట్టెక్కించడమే కమలనాథుల ఉద్దేశంగా కనిపిస్తోంది. 'కేంద్ర ప్రభుత్వం పడిపోతే రాష్ట్రప్రభుత్వం కూడా ఎందుకు పడిపోవాలి?, ప్రభుత్వం ఎన్నేళ్లు ఉండాలనే అధికారాన్ని ప్రజల చేతిలోంచి తప్పించి, ఎన్నికల సంఘానికి కట్టబెట్టడం సబబేనా?' అంటూ విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలు ఆలోచించదగినవే. సామదానభేదోపాయాలను ప్రయోగించి తాము అనుకున్నది సాధించుకోవడం బిజెపి పెద్దలకు వెన్నతో పెట్టిన విద్య. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలో మూడింట రెండొంతుల మంది ఆమోదం తప్పనిసరన్న సంగతి కేంద్రంలోని పెద్దలకు తెలియదనుకోవడం అవివేకం. లోక్‌సభలో జమిలి బిల్లుల ప్రవేశానికి తీర్మానం ప్రవేశపెట్టడం వెనుక వారి వ్యూహం వేరు. బిల్లులను సభలో ప్రవేశపెట్టేందుకు సాధారణ మెజారిటీ సరిపోతుంది. అందుకు మార్గాన్ని సుగమం చేసుకున్నారు. బిల్లులను సంయుక్త పార్లమెంటరీ సంఘానికి పంపించాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తాయన్నదీ కమలనాథులు ముందుగా ఊహించినదే. అందుకనే, అడిగినదే తడవు సరేనంటూ అధికారపక్షం తలూపింది. వాస్తవానికి రాజ్యాంగ సవరణ బిల్లును జెపిసికి పంపించాలంటూ మంత్రివర్గ సమావేశంలో ప్రధానమంత్రే స్వయంగా అభిప్రాయపడ్డారట. పారిశ్రామికవేత్త అదానీ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ సంఘం (జెపిసి)నియామకానికి విపక్షాలు పదేపదే డిమాండ్ చేసినా, సభను అనేక మార్లు స్తంభింపజేసినా ఒప్పుకోని ప్రధాని అండ్ కో, జమిలి ఎన్నికల బిల్లుపై అడగకముందే అంగీకరించడం వెనుక ఆలోచన వేరు. సభలో బిజెపి అత్యధిక సీట్లు గల పార్టీ కాబట్టి ఆ పార్టీ సభ్యులే సంయుక్త పార్లమెంటరీ సంఘంలోనూ ఎక్కువ మంది ఉంటారు. అక్కడ వారి మాటే చెల్లుబడి అయ్యే అవకాశం ఉంటుంది. పైగా జెపిసి నివేదిక సమర్పించడానికి 90 రోజుల గడువు ఉంటుంది. ఈలోగా ఇతర పార్టీలకు గాలం వేయడానికి తమకు తగిన సమయం ఉంటుందన్న దూరాలోచనే జెపిసి నియామకానికి కారణంగా కనిపిస్తోంది. ఒకవేళ సకాలంలో మద్దతు కూడగట్టలేకపోతే జెపిసి గడువును పొడిగించే అవకాశం ఉండనే ఉంది. లోక్‌సభలో ఎన్‌డిఎకు ఉన్న బలం 293 మాత్రమే. రాజ్యాంగ సవరణ బిల్లుపై ఓటింగ్ నిర్వహించే రోజున సభలో పూర్తి సంఖ్యలో 543 మంది సభ్యులూ హాజరైతే ఎన్‌డిఎకు 362 మంది సభ్యుల మద్దతు అవసరమవుతుంది. అంటే, తమకు ఉన్నసభ్యులకంటే అదనంగా మరో 69 మంది మద్దతు అవసరమవుతుంది. మొన్నటి ఓటింగ్‌లో నలుగురు సభ్యులు కలిగిన వైసిపి కూడా ఈ బిల్లుకు మద్దతు తెలిపింది. ఇండియా కూటమిలో చేరని మరో ఆరు పార్టీలకు చెందిన తొమ్మిదిమంది ఎంపిలు జమిలి బిల్లును ప్రస్తుతానికి వ్యతిరేకించినా, వీరు చివరివరకూ అదే వైఖరికి కట్టుబడి ఉండకపోవచ్చు. మరో మూడు నెలల్లో ఇలాంటి మరికొన్ని పార్టీలను బిజెపి కూడగట్టదని అనుకోలేం. పైపెచ్చు ఇండియా కూటమిలో పొడసూపుతున్న విభేదాలు కూడా ఎన్‌డిఎకు కలసిరావచ్చు. ఇండియా కూటమి పక్షాలన్నీ ఏకతాటిపై నిలిచి జమిలి ఎన్నికల బిల్లును వ్యతిరేకించినా, జెపిసి నివేదిక సమర్పించేంత వరకూ ఈ ఐకమత్యం ఇలాగే ఉంటుందా లేక బిజెపి నేతల ప్రలోభాలకు లోనై జమిలి వైపు మొగ్గుచూపేవారు ఉంటారా అనేది వేచి చూడవలసిన అంశం.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com